NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, గురువారం 03-10-2024 సంపుటి : 15 సంచిక : 97, పేజీలు 13 వెల : 4/-



3 లో..

సెప్టెంబర్‌లో రూ.1.73 లక్షల కోట్ల జిఎస్‌టి వసూళ్లు




3 లో..

సామ్‌సంగ్ ఎఐ ఫీచర్లు ఉచితం కాదు..!

# డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన

- 238 ప్రాంతాల్లో నేటి నుంచి పైలట్ సర్వే
- నేడు ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన పక్రియను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చబోతున్నది. ఈ మేరకు డిజిటల్ హెల్త్ కార్డును అమల్లోకి తీసుకుని రాబోతున్నది. ఎలాంటి భేదాలు లేకుండా ప్రజలందరికీ హెల్త కార్డుల వివరాలు పొందుపర్చనుంది. ఈ మేరకు గురువారం పైలెట్ ప్రాజెక్ట్‌ను సిఎం రేవంత్ ప్రారంభిస్తారు. మరోవైపే ఈ అంశంపై చర్చించిన రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, ప్రత్యేక నంబరుతో స్మార్ట్ కార్డులివ్వనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు 119 నియోజకవర్గాల్లోని 238 ప్రాంతాల్లో పైలట్ సర్వే నిర్వహిస్తున్నారు. పైలట్ ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభిస్తారు. అత్యంత ప్రాముఖ్యం కలిగిన ఈ కార్డుల కోసం పొరపాట్లకు తావు లేకుండా వివరాలు నమోదు చేయించాలని కలెక్టర్లను ఇప్పటికే ఆదేశించారు. నియోజకవర్గంలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని ఎంచుకుని ఎన్యుమరేషన్ చేపడతారు.. ఒకవేళ పూర్తిగా అర్బన్ ప్రాంతమైతే రెండు వార్డులు/డివిజన్లు ఎంచుకుంటారు. ఇందుకు అనుగుణంగా డిజిటల్ సర్వేకు అధికారులు రంగం సిద్ధం చేశారు.



# బ్యూటీఫికేషన్ కాదిది.. లూటిఫికేషన్ ఇది

- రేవంత్ కు కెటిఆర్ చురకలు
- రేవంత్ లూటీ కోసమే మూసి ప్రాజెక్ట్
- డిపిఆర్ కూడా లేని ప్రాజెక్ట్ ఇది
- ఏకంగా లక్షన్నర కోట్ల ఖర్చట
- హైడ్రా వెనుక రాహూల్ గాంధీ
- బుల్ డోజర్లను పంపిస్తున్నది అతనే
- నడిపిస్తున్నది మాత్రం రేవంత్ రెడ్డి
- మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

ఇది మూసీ బ్యూటిఫికేషన్ కాదని, లూటిఫికేషన్ అని రేవంత్ రెడ్డికి చురక అంటించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ . మూసీ ప్రాజెక్టుపై కనీసం ప్రాజెక్టు రిపోర్టు కూడా లేదన్నారు. సుందరీకరణ కోసం డబ్బు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పాలన్నారు. ఈ అంశంపై రెండు మూడు రోజుల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తానన్నారు. తెలం గాణ భవన్ లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, కేవలం డబ్బు కోసమే మూసీ సుందరీకరణ ప్రాజెక్టును ఈ ప్రభుత్వం చేపట్టిందని ఆరోపించారు. బుల్డోజర్ ప్రభుత్వంతో తెలంగాణ ప్రజలు ఇబ్బందిపడుతుంటే రాహుల్ గాంధీ ఎక్కడ ఉన్నారు? అని ప్రశ్నించారు. హైడ్రాను నడిపిస్తోంది రేవంత్ రెడ్డి కాదని, రాహుల్ గాంధీ దీని వెనుక ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ వెనుక ఉండి పేదల పైకి బుల్డోజర్ పంపిస్తున్నారని మండిపడ్డారు. నోట్ల కట్టల కోసం చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల కష్టాలు పట్టవా? అని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మం త్రులకు సయో ధ్య ఉన్నట్లుగా కనిపించడం లేదని అన్నారు.

# చెత్త పన్నుకు చెల్లుచీటీ!

- మార్చిలోగా బందరు పోర్టు పూర్తి చేస్తాం
- గతంలో ఉన్నది చెత్త ప్రభుత్వం
- సాలిడ్ వేస్ట్ కేంద్రాలకు రంగేశారు
- 85 లక్షల టన్నుల చెత్త పేరుకుపోయింది
- ఇక చెత్త పన్నులు వసూలు చేయొద్దు
- కేబినేట్‌లో నిర్ణయం తీసుకుంటాం
- మార్చిలోగా బందరు పోర్టు పూర్తి చేస్తాం
- నేషనల్ కాలేజీని దత్తత తీసుకుంటాం

వార్త 2లో



ఏపీలో చెత్త పన్నుపై ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. చెత్త పన్నును పూర్తిగా రద్దు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. చెత్త మీద పన్నును పూర్తిగా రద్దు చేస్తున్నాం.. వచ్చే కేబినెట్ భేటీలో ఈ అంశాన్ని పెట్టి ఆదేశాలిస్తాం..



# ఆ స్టార్ కపుల్‌ని విడదీసింది కేటీఆరే..

- సినిమా నటీనటులకు డ్రగ్స్ అలవాటు చేసింది ఆయనే
- హీరోయిన్ల జీవితాలతో ఆడుకోవడం ఆయనకు అలవాటు
- రేవ్ పార్టీలతో బ్లాక్ మెయిల్
- కేటీఆర్ పై విరుచుకుపడ్డ మంత్రి కొండా సురేఖ

వార్త 2లో



వార్త 2లో

# హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోద ముద్ర

- హైడ్రా కార్యక్రమాలకు ఇక చట్ట బద్ధత
- విస్తృత అధికారాలు కట్టబెట్టిన ప్రభుత్వం
- చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు,
- ప్రభుత్వ స్థలాలు సంరక్షించడం హైడ్రా బాధ్యత

# మా నోళ్లు కాదు.. నీ నోరే యాసిడ్‌తో కడగాలి..

## కేటీఆర్‌పై సీతక్క ఫైర్

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

మాజీ మంత్రి కేటీఆర్‌పై తెలంగాణ మహిళా మంత్రులు ఒకరి తరువాత ఒకరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హీరోయిన్ల జీవితాలతో మాజీ మంత్రి కేటీఆర్ చెలగాటమాడారు అంటూ మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేయగా... తాజాగా మంత్రి సీతక్క కూడా మాజీ మంత్రిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ఆడబిడ్డల పండుగ బతుకమ్మ మొదటి రోజే మహిళా మంత్రులను కించపరిచి కేటీఆర్ తన నైజాన్ని చాటుకున్నారన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ రోజే కేటీఆర్ గలీజ్ మాటలు వినాల్సి రావటం దురదృష్టమని వ్యాఖ్యలు చేశారు. “మా నోళ్లను పినాయిల్‌తో కడగాలని మాట్లాడిన కుసంస్కారి కేటీఆర్. పండగల పూట మహిళ పట్ల చీప్ కామెంట్ చేసే కేటీఆర్ నోటినే యాసిడ్‌తో కడగాలి” అంటూ ధ్వజమెత్తారు. పండగల పూట మహిళలు, మహిళా మంత్రులను కించపరచడం కేటీఆర్‌కు ఫ్యాషన్ అయిపోయిందన్నారు.





# కొండా సురేఖ ఏడిస్తే మాకేమి సంబంధం

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

హీరోయిన్ల జీవితాలతో ఆడుకోవడం కేటీఆర్‌కు అలవాటని, అక్కినేని నాగచైతన్య – సమంత విడిపోడానికి కేటీఆరే కారణమంటూ మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. “మాకు సంబంధం లేని వ్యవహారంలో కొండా సురేఖ మాపై ఏడుస్తున్నారు. నేను హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేస్తున్నానని కొండా సురేఖ అనలేదా? నాకు కుటుంబం.. భార్య.. పిల్లలు లేరా? మొదట.. కొండా సురేఖ, సీతక్కలు సీఎం రేవంత్ నోరును ఫినాయిల్‌తో కడగాలి.

# ఆ స్టార్ కపుల్‌ని విడదీసింది కేటీఆరే..

సినిమా నటీనటులకు డ్రగ్స్ అలవాటు చేసింది ఆయనే

హీరోయిన్ల జీవితాలతో ఆడుకోవడం ఆయనకు అలవాటు

రేవ్ పార్టీలతో బ్లాక్ మెయిల్

కేటీఆర్ పై విరుచుకుపడ్డ మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

అక్కినేని హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంత విడిపోవడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమని ఆరోపించారు మంత్రి కొండా సురేఖ. కేటీఆర్‌కు హీరోయిన్ల జీవితాలతో ఆడుకో వడం అలవాటని.. వారికి డ్రగ్స్ అలవాటు చేసింది ఆయనేనన్నారు. బాపూఘాట్ లోనేడు జరిగిన గాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మీడియాతో మాట్లాడుతూ.."కేటీఆర్ కు తల్లి అక్క, చెల్లి లేరా. హీరోయిన్ల జీవితాలతో కేటీఆర్ ఆడుకున్నారు. మత్తు పదార్థాలు అలవాటు చేశారు. వాళ్ల ఫోన్లు ట్యాప్ చేశారు. చాలా మంది హీరో యిన్లు త్వరగా పెళ్లిళ్లు చేసుకుని సినిమా ఇండస్ట్రీ నుంచి తప్పుకో వడానికి ఆయనే కారణం అంటూ ఆరోపణలు గుప్పించారు.ఆయన డ్రగ్స్‌కు అలవాటుపడి వాళ్లకూ అలవాటు చేశారని మండిపడ్డారు కొండా సురేఖ. రేవ్ పార్టీలు చేసుకుని వాళ్లని బ్లాక్ మెయిల్ చేశారని, ఈ విషయం సినీ ఇండస్ట్రీలో ఉన్న అందరికీ తెలుసన్నారు. బీఆర్ఎస్ దొంగ ఏడుపులు మాకవసరం లేదని అంటూ హరీశ్ రావు మనసున్న మనిషిగా స్పందించారన్నారు.. తనపై ట్రోలింగ్ జరిగినప్పుడు ఎందుకు స్పందించలేదని కేటీఆర్ ను నిలదీశారు. మంత్రి సీతక్క, మేయర్ గద్వాల విజయలక్ష్మిపై అసభ్యకర పోస్టులు పెట్టారని అంటూ ఐదేళ్లు బీఆర్ఎస్‌లో పనిచేశానని, తన వ్యక్తిత్వం అందరికీ తెలుస న్నారు. అసభ్యకరంగా పోస్టులు పెట్టినవారిపై ఫిర్యాదు చేశామన్నారు. రాజకీయ విలువలు దిగజారిపోయాయన్నారు. ప్రభుత్వం తప్పు చేస్తే ఎత్తిచూపాలని, వ్యక్తిత్వం దెబ్బతీసేలా ప్రవర్తించవద్దని అన్నారు. దుబాయి నుంచి నాలుగు సోషల్ మీడియా అకౌంట్లతో తనపై ఫేక్ పోస్టులు పెడుతున్నారు"అని సురేఖ అన్నారు.

# హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోద ముద్ర

హైడ్రా కార్యక్రమాలకు ఇక చట్ట బద్ధత

విస్తృత అధికారాలు కట్టబెట్టిన ప్రభుత్వం

చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు,

ప్రభుత్వ స్థలాలు సంరక్షించడం హైడ్రా బాధ్యత

ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయ కార్యక్రమాలు హైడ్రాకే

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ- హైడ్రాకి విస్తృతాధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. రాజముద్ర పడటంతో ఇకపై హైడ్రా చేపట్టే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత లభించింది. ఆ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించ నున్నారు. అప్పటివరకు హైడ్రాకి ఈ ఆర్డినెన్స్ రక్షణగా ఉండనుంది. ఇది ఇలా ఉంటే ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆర్డినెన్స్‌పై గవర్నర్ పలు సందేహాలు వ్యక్తం చేయగా పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ నివృత్తి చేయడంతో జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు, ఆటస్థలాలు సహా ప్రభుత్వ ఆస్తులను సంరక్షించడం సహా ప్రకృతి వైపరీత్యాల సమయంలో రక్షణ చర్యలు, భారీ వర్షాలు వచ్చినప్పుడు ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకొని క్రమబద్ధీకరించడం, అగ్నిమాపకశాఖ సేవలకు ఎన్?ఓసీ జారీ తదితర లక్ష్యాలతో జులై 19న జీవో ఎమ్?ఎస్ 99 ద్వారా రాష్ట్రప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది.రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా పరిధిలో ఓఆర్?ఆర్? వరకు ఉన్న ప్రాంతాన్ని హైడ్రా పరిధిలో చేర్చారు. హైడ్రా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్తుల పరిరరక్షణ విభాగం, విపత్తు నిర్వహణ విభాగాలు ఇప్పటికే పనిచేస్తుండగా, ఆర్డినెన్స్‌తో మరిన్ని కీలక అధికారాలు హైడ్రాకు దాఖలుపడ్డాయి. ఆ విభాగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఇటీవలే పలువురు ఉన్నతాధికారులు, సిబ్బందిని ప్రభుత్వం కేటాయించింది.ఆక్రమణలను పరిశీలించడం, నోటీసులివ్వడం, ప్రభుత్వ స్థలాల్లోని ఆక్రమణల తొలగింపు అధికారం కల్పించే జీహెచ్ఎంసీ చట్టం-1955లోని సెక్షన్ 374బీ ని ఆర్డినెన్స్‌లో చేర్చారు. అనధికారిక ప్రకటనలకు జరిమానాలు విధించే అధికారం హైడ్రాకు బదిలీ అయింది. పురపాలక చట్టం-2019 ప్రకారం సంబంధిత కార్పొరేషన్, మున్సిపాలిటీ కమిషనర్‌కి ఉన్న అధికారాలు, బీపాస్ చట్టం-2020 ప్రకారం జోనల్ కమిషనర్ నేతృత్వంలోని జోనల్ టాస్క్‌ఫోర్స్ కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా టాస్క్‌ఫోర్స్‌కు ఉన్న అధికారాలను హైడ్రాకు ఇచ్చారు. హెచ్ఎండీఏ చట్టం-2008లోని పలు సెక్షన్ల కింద కమిషనర్‌కు ఉన్న అధికారం, భూ ఆదాయ చట్టంలోని సెక్షన్ 1317ఎఫ్ ప్రకారం ఆక్రమణల తొలగింపు, ఆస్తుల పరిరక్షణకి ఆర్డీవో, కలెక్టర్‌కు ఉన్న అధికారాలు, అవే అంశాలకు సంబంధించి నీటిపారుదల చట్టంలోని అధికారాలు, జీవో ఎం.ఎస్-67 ద్వారా 2002లో యూడీఏ/ఎగ్జిక్యూటివ్ అధికారికిచ్చిన అధికారా లని హైడ్రాకు కట్టబెట్టారు.భూ ఆక్రమణ చట్టం-1905లోని పలు సెక్షన్ల కింద జిల్లా కలెక్టర్, తహసీల్దార్, డీటీకి ఉన్న అధికారాలు, వాల్టా చట్టం-2002, తెలంగాణ బిల్డింగ్ రూల్స్, ఫైర్ సర్వీసెస్ చట్టంలోని పలు అధికారాలను హైడ్రాకి వర్తింపజేశారు. నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో జాప్యానికి తావు లేకుండా హైడ్రా కొత్త అధికారాలతో స్వయంగా చర్యలను సకాలంలో తీసుకోగలుగుతుంది.

# వడ్డీల పేరుతో వేధిస్తే కఠిన చర్యలు

ఏలూరు కాల్ మనీ ఘటనపై హోంమంత్రి స్పదన

అవసరమైతే క్రిమినల్ కేసులు తప్పవన్న అనిత

అమరావతి, నీలగిరి వార్త ప్రతినిధి

వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని ఏపీ హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఏలూరు కాల్ మనీ ఘటనపై ఆమె స్పందించారు. కిస్తీలకు ముందే వడ్డీ కోత, సమయం దాటితే డబుల్ కిస్తీ పేరుతో చేసే కాల్ మనీ వ్యవహారంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక వడ్డీలు, అక్రమ వసూళ్లతో వేధిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటివి జరగకుండా ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రోజూవారీ వడ్డీ పేరుతో సామాన్య ప్రజలను జలగల్లా పీల్చిపిప్పి చేసే వారిని సహించబోమన్నారు. వసూళ్ల పేరుతో అమాయకులను బలిచేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు. వడ్డీ వ్యాపారాలను సీరియస్‌గా తీసుకున్నామని మంత్రి అనిత తెలిపారు. వైకాపా నేత కాల్ మనీ దందాకు తాము బలయ్యామని ఇటీవల ఏలూరులో బాధితులు ఆరోపించారు. అప్పు ఇచ్చి దానికి ఇష్టమొచ్చినట్లు వడ్డీలు కట్టించుకునే వారని, సమయానికి కట్టకపోతే అసభ్యపదజాలంతో తిట్టేవారని వాపోయారు. భయపడి కట్టినా ఇంకా బకాయి ఉన్నారంటూ వేధించేవారని పేర్కొన్నారు. అప్పు ఇచ్చిన సమయంలో తీసుకున్న ప్రామిసరీ నోట్లతో ఇప్పుడు కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఏలూరు ఎస్పీతో మంత్రి అనిత ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.



# చెత్త పన్నుకు చెల్లుచీటీ!

మార్చిలోగా బందరు పోర్టు

పూర్తి చేస్తాం

గతంలో ఉన్నది చెత్త ప్రభుత్వం

సాలిడ్ వేస్ట్ కేంద్రాలకు

రంగేశారు

85 లక్షల టన్నుల

చెత్త పేరుకుపోయింది

ఇక చెత్త పన్నులు వసూలు

చేయొద్దు

కేబినేట్‌లో నిర్ణయం

తీసుకుంటాం

మార్చిలోగా బందరు పోర్టు

పూర్తి చేస్తాం

నేషనల్ కాలేజీని దత్తత

తీసుకుంటాం

ఇకమీదట పింగళి వెంకయ్య

మెడికల్ కాలేజీగా మారుస్తాం

మచిలీపట్నం స్వచ్ఛతా హి సేవా

కార్యక్రమంలో సీఎం

మచిలీపట్నం : నీలగిరి వార్త ప్రతినిధి

ఏపీలో చెత్త పన్నుపై ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. చెత్త పన్నును పూర్తిగా రద్దు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. చెత్త మీద పన్నును పూర్తిగా రద్దు చేస్తున్నాం.. వచ్చే కేబినెట్ భేటీలో ఈ అంశాన్ని పెట్టి ఆదేశాలిస్తాం.. అధికారులు కూడా చెత్త పన్నును ఇకపై వసూలు చేయవద్దు అంటూ సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బుధవారం మచిలీపట్నంలో జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా స్వచ్ఛత హి సేవా ప్రజావేదిక సభలో ప్రకటించారు.ఈ సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. మీ ఊరు వస్తుంటే, ఎక్కడబడితే అక్కడ చెత్త కుప్పలు, కుప్పలుగా.. చెత్త అడవులుగా పెరిగాయన్నారు. 2.43, 612 మరుగుదొడ్లు నిర్మించామని, 8124 సామూహిక టాయిలెట్నిర్మించి 110 మున్సిపాలిటీలను ఏడీఎఫ్ మార్చామన్నారు. ఎన్నికల ముందే అది చెత్త ప్రభుత్వమని చెప్పామని, ఏపీ మొత్తంలో 85 లక్షల టన్నుల చెత్త గుట్టలు గుట్టలుగా మారిపోయిందన్నారు. గత ప్రభుత్వం పేర్చిన 85 లక్షల టన్నుల చెత్త పేరుకు పోయిందని, ఈ చెత్త మీద పన్ను వేశారని, పన్ను చెల్లించక పోతే చెత్త మీద పన్ను వేసి షాపులు మీద పడవేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త మీద పన్ను వేయటానికి వీలు లేదు. ఎక్కడా వసూలు చేయటానికి వీల్లేదు, ఈ రోజు నుంచే చెత్త పన్నును రద్దు చేస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**సాలిడ్ వేస్ట్ కేంద్రాలకు రంగేశారు**

గ్రామ పంచాయతీల్లో 41,500 మరుగుదొడ్డు కట్టాం , 9, 838 సాలిడ్ వేస్టు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఈ చెత్తను తీసుకు పోవడం మానేసి, షెడ్లకు సొంతానికి వాడుకున్నారని ఆరోపించారు. వైసీపీ నేతల ముఖానికి వేసి ఊరంతా తిప్పితే బుద్ధి వచ్చేదని విరుచుకుపడ్డారు. ఉదాత్తమైన మనసుతో షెడ్‌లు పెడితే%౫% కేంద్రం డబ్బులు ఇచ్చింది. వాటిని కూడా ఇష్టం వచ్చినట్లు చేసి నిధులు లేకుండా చేశారు. కరెంటు ఉత్పత్తి చేసే ప్లాంట్లు రెండు మాత్రం పని చేస్తున్నాయి. మిగతా అన్ని ప్లాంట్లు పనికి రాకుండా చేశారు. రోడ్ల మీద చెత్త ఉండేందుకు వీలు లేదు.. ఎన్ని ప్లాంట్లు అయినా పెడతాం. చెత్త నుంచి కరెంటు తయారీ ప్లాంట్లను పునరుద్ధరిస్తాం. ప్రతిఒక్కరూ స్వచ్ఛ సేవకులు కావాలి.. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధించాలి. గాంధీ జయంతిన 2029 కి ఏపీ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తయారు కావాలని మనం సంకల్పం చేయాలి' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

**మెడికల్ కాలేజీకి పింగళి వెంకయ్య పేరు..**

హిందూ జాతీయ కళాశాలను దత్తత తీసుకుని ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు. కృష్ణా పత్రిక వ్యవస్థాపకులు ముట్నూరి కృష్ణారావు, జెండా కర్త తోట నరసయ్య, బోగరాజు పట్టాభి సీతారామయ్య వంటి వారు ఈ ప్రాంతం నుంచి వచ్చారని, మెడికల్ కాలేజీకి పింగళి వెంకయ్య పేరు పెడతామని హామీ ఇచ్చారు. 2025 మార్చి లోపు బందరు పోర్టును ప్రారంభిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఇప్పటికే పోర్టు పని పూర్తయ్యేదని, ఆ పనులను కూడా దెబ్బతీశారని గత పాలకులను విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, మచిలీపట్నం ఎంపీ బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్





అనంతరం ప్రాయశ్చిత్త దీక్ష విరమణ

వేదాశీర్వచనం చేసిన పండితులు

కూతుళ్లతో కలసి తిరుమల శ్రీవారి దర్శనం

చిన్నకూతురుతో డిక్లరేషన్ ఇచ్చిన పవన్

తిరుమల, నీలగిరి వార్త ప్రతినిధి

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన పవన్... దీక్ష విరమణ కోసం తిరుమలకు వచ్చారు. మంగళవారం కాలిబాటన తిరుమలకు వచ్చిన ఉపముఖ్యమంత్రి బుధవారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. తన ఇద్దరు కుమార్తెలతో కలిసి మహాద్వారం గుండా ఆలయంలోకి పవన్ ప్రవేశించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఆయనకు టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం తన ఇద్దరు కుమార్తెలతో కలిసి పవన్ శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం సమయంలో వారాహి డిక్లరేషన్ బుక్‌ను స్వామి వారి పాదాల వద్ద ఉంచి ఆశీస్సులు పొందారు. ఆ పుస్తకాన్ని చేత పట్టుకొని ఆలయం వెలుపల మీడియాకు ప్రత్యేకంగా చూపించారు. సనాతన ధర్మానికి సంబంధించిన అంశాలతో బుక్‌ను రూపొందించినట్లు సమాచారం. గురువారం వారాహి సభలో పుస్తకంలోని అంశాలను ప్రజలకు డిప్యూటీ సీఎం తెలియజేయనున్నారు. దర్శనం తర్వాత అన్నదానం కేంద్రం వద్దకు చేరుకున్నారు. అన్నప్రసాదంలో అన్నప్రసాదాన్ని పవన్ స్వీకరించారు. అన్నదానంలో తనిఖీలు ముగించి అక్కడి నుంచి గాయత్రి నిలయానికి పవన్ కళ్యాణ్ బయలుదేరి వెళ్లారు. కాగా.. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పెద్ద కూతురు ఆధ్య, కుమారుడు అఖిరా నందన్ తరచూ మీడియా ముందుకు రావడంతో వారిద్దరూ అందరికీ సుపరిచితమే. అయితే పవన్ తన చిన్న కుమార్తె పలీనా అంజని కొణిదెలను మాత్రం తొలిసారి మీడియా ముందుకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పలీనా అంజని తిరుమల శ్రీవారి దర్శనానికి డిక్లరేషన్ ఇచ్చారు. పలీనాతో డిక్లరేషన్ పత్రాలపై పవన్ సంతకాలు చేయించారు. టీటీడీ ఉద్యోగులు తీసుకువచ్చిన డిక్లరేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. అయితే పలీనా అంజని మైనర్ అయినందున తండ్రిగా పవన్ కళ్యాణ్ కూడా ఆ పత్రాలపై సంతకాలు చేశారు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలో మీడియాపై టీటీడీ ఆంక్షలు విధించింది. ఆలయం వద్ద గొల్లమండపంకే మీడియాను పరిమితం చేసింది. పవన్ కళ్యాణ్ ఆలయం వెలుపలకి వచ్చిన సమయంలోనూ మీడియాను బయటకు రాకుండా టీటీడీ అధికారులు అడ్డుకున్నారు. అటు అన్నదాన సముదాయంలోకి మీడియాకు నో ఎంట్రీ విధించారు. ఈ క్రమంలో టీటీడీ, భద్రతా సిబ్బంది తీరుకు నిరసనగా మీడియా ప్రతినిధులు ఆందోళనకు దిగారు...కాగా.. ప్రాయశ్చిత్త దీక్షను విరమించేందుకు నిన్న మధ్యాహ్నమే పవన్ తిరుమలకు చేరుకున్నారు. గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరిన పవన్ మధ్యాహ్నం 3.30 గంటలకు రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. నడకమార్గం ద్వారా తిరుమలకు వెళ్లాలనుకున్న ఆయన.. ఎయిర్‌పోర్టు నుంచి అలిపిరి పాదాల మండపం వద్దకు చేరుకున్నారు. భద్రతా సమస్య ఉన్న నేపథ్యంలో రోడ్డు మార్గం ద్వారా తిరుమలకు వెళ్లాలని పోలీసులు సూచించారు. దీంతో అలిపిరి నుంచి తిరుపతిలోని శ్రీపద్మావతి అతిథిగృహానికి చేరుకున్నారు. మెట్ల మార్గంలో వెళ్లి దీక్ష విరమించనున్నట్టు ఇదివరకే ప్రకటించడంతో... సాయంత్రం 4.50 ప్రాంతంలో అలిపిరి చేరుకున్నారు. అలిపిరి పాదాల మండపం వద్ద సాష్టాంగ నమస్కారం చేసి పటిష్ఠ భద్రత మధ్య పవన్ కళ్యాణ్ నడక మొదలుపెట్టారు. రెండు మోకాళ్లకు బెల్ట్‌లు (నీ క్యాప్) ధరించారు. అయినప్పటికీ మెట్లు ఎక్కేక్రమంలో పవన్‌లో అలసట కనిపించింది. మధ్యమధ్యలో ఎక్కువ విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. మోకాళ్ల పర్వతం వరకు వేగంగా నడిచారు. అక్కడ కాళ్ల నొప్పి తీవ్రం కావడంతో ఫిజియోథెరపీ తీసుకోవాల్సి వచ్చింది. ఒకదశలో మోకాళ్ల పర్వతం నుంచి వాహనంలో తిరుమలకు వెళతారన్న ప్రచారం జరిగింది. దీనికి అనుగుణంగా సిబ్బందీ అప్రమత్తం అయ్యారు. అయితే, ఏడో మైలు నుంచి నెమ్మదిగా నడుచుకుంటూ రాత్రి 9.20 గంటల ప్రాంతంలో తిరుమలకు చేరుకున్నారు. వాహనాలు సిద్ధంగా ఉంచినప్పటికీ ఆర్టీసీ బస్టాండు వరకు నడిచారు. అప్పటికే అభిమానులు పెద్దఎత్తున చేరుకోవడంతో ఆర్టీసీ బస్టాండు నుంచి వాహనంలో గాయత్రి సదన్‌కు చేరుకున్నారు. రాత్రికి అక్కడే బస చేశారు. ఇదిలా ఉండగా.. తిరుమల లడ్డూ అపవిత్రంపై జనసేన నేతలు ప్రాయశ్చిత్త దీక్షలు చేపట్టారు. ఈ క్రమంలో తిరుమలకు వచ్చిన పవన్ కళ్యాణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. కుమార్తెలు ఆద్య, పొలెనా అంజన, దర్శకుడు త్రివిక్రమ్, ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయితో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం ప్రాయశ్చిత్త దీక్షను విరమించారు. గొల్ల మండపంలో పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేశారు. తితిదే అధికారులు పవన్‌కు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత ఆయన తరిగొండ వెంగమాంబ అన్నదాన సత్రానికి వెళ్లి పరిశీలించారు. తిరుమల లడ్డూ కల్తీ నేపథ్యంలో పవన్ ఇటీవల ప్రాయశ్చిత్త దీక్షను చేపట్టారు. 11 రోజుల పాటు దీన్ని కొనసాగించారు. రేణిగుంట విమానాశ్రయం నుంచి మంగళవారం సాయంత్రం తిరుపతి చేరుకున్న ఆయన.. అలిపిరి మెట్లమార్గం నుంచి కాలినడకన తిరుమలకు వచ్చారు. శ్రీవారి దర్శనానంతరం పవన్ కళ్యాణ్ వారాహి డిక్లరేషన్ బుక్‌తో వెలుపలకు వచ్చారు. చేతిలో ఎర్ర పుస్తకం ఉండటంతో భక్తులు ఆసక్తిగా గమనించారు.



NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# పెను విపత్తులో పశ్చిమాసియా

అమెరికా అండ చూసుకుని ఇష్టానుసారంగా చెలరేగుతున్న యూదు దురహంకార ఇజ్రాయిల్ నేడు పశ్చిమాసియాకు పెను విపత్తుగా మారింది. గాజా, వెస్ట్‌బ్యాంక్‌లపై క్రూరమైన దాడులు చేస్తూ అమాయక పౌరులను పెద్దయెత్తున ఊచకోత కోస్తున్న యుద్ధోన్మాది నెతన్యాహు ఇప్పుడు లెబనాన్‌పై తెగబడ్డాడు. ఈ ప్రాంతంలో ఇరాన్‌కు మిత్రులుగా వున్న హిజ్బుల్లాలు, హౌతీలపైన ఏకపక్షంగా దాడులు చేయడం ద్వారా ఆ దేశాన్ని యుద్ధంలోకి లాగాలని,



తద్వారా దీనిని ప్రాంతీయ యుద్ధంగా మార్చాలని అమెరికా, దాని తైనాతీల దుష్ట పన్నాగం. పాలస్తీనా భూభాగాలను చాలా వరకు కబళించిన ఇజ్రాయిల్ ఇప్పుడు పశ్చిమాసియాలోని ఇతర దేశాల భూభాగాలను కూడా ఆక్రమించుకోవాలని చూస్తోంది. గాజా నుంచి లెబనాన్‌కు, అటు నుంచి ఇరాన్‌కు యుద్ధాన్ని విస్తరింపజేయడం ద్వారా గ్రేటర్ ఇజ్రాయిల్‌తో బాటు ఈ ప్రాంతంలో తన భౌగోళిక రాజకీయ వ్యూహాన్ని నెరవేర్చుకోవచ్చన్నది అమెరికా పన్నాగం. అవినీతి, కుంభకోణాల్లో పీకల్లోతున కూరుకుపోయిన నెతన్యాహు తన పదవిని కాపాడుకోవడానికి యుద్ధాన్ని ఒక సాధనంగా వాడుకుంటున్నాడు. ఇందుకు లెబనాన్‌ను రెండో యుద్ధ ప్రయోగశాలగా చేసుకున్నాడు. పేజర్లు, వాకీటాకీలను బాంబులుగా చేసుకుని గత వారం ఉగ్రదాడికి తెగబడ్డాడు. ఈ వారం రోజుల్లో పిల్లలు, మహిళలతో సహా 550 మంది అమాయక పౌరుల ప్రాణాలను బలిగొన్నాడు. హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా హత్యతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. అంతకుముందు ఇరాన్ అధ్యక్షుడు విమాన ప్రమాదంలో మరణించడం వెనుక ఇజ్రాయిల్ హస్తం ఉన్నట్లు అనుమానాలున్నాయి.

కొత్త అధ్యక్షుడు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన హమాస్ నేత హనియే హత్య, ఇరాన్ మిత్రులుగా ఉన్న సంస్థలపైన, వ్యక్తులను టార్గెట్‌గా చేసుకుని దాడులు చేసి చంపడం ఇవన్నీ ఇరాన్‌ను కవ్వించే చర్యలే. అయినా, ఇరాన్ రెచ్చిపోకుండా సంయమనం పాటిస్తోంది. అమెరికా, ఇతర పశ్చిమ దేశాల మద్దతుతో దురాగతాలకు పాల్పడుతున్న ఇజ్రాయిల్‌ను కట్టడి చేయాలని ఐరాస భద్రతామండలిని కోరింది. ఈ ప్రపంచ సంస్థ వార్షిక సదస్సులో నెతన్యాహు మరింత బరితెగించి, యుద్ధాన్ని మరింత విస్తరింపజేస్తానంటూ హూంకరించాడు. ఆ తరువాత కొద్దిసేపటికే హిజ్బుల్లాలకు పట్టు ఉన్న దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయిల్ సైన్యం భీకర వైమానిక దాడులకు దిగింది. తాజాగా భూతల దాడులకు సైతం తెగబడింది. ఏడాది క్రితం తుమ్మితే ఊడే ముక్కులా ఉన్న ఇజ్రాయిల్‌లోని నెతన్యాహు సంకీర్ణ ప్రభుత్వం%ఔ% పాలస్తీనా పౌరులపై దాష్టీకాలను, నిర్బంధాన్ని మరింత పెంచడం ద్వారా హమాస్ దాడులు చేయడానికి పరోక్షంగా పురికొల్పింది. హమాస్ దాడిని సాకుగా చూపి 40 వేల మందికిపైగా అమాయకులైన పాలస్తీనా పౌరులను ఊచకోత కోసింది. ఆకలి, వ్యాధులతో%ఔ% దాదాపు రెండు లక్షల మంది మరణానికి పరోక్షంగా కారణమైంది. పాలస్తీనా సమస్యకు రాజకీయ పరిష్కారం కనుగొనేందుకు యత్నించకుండా దాడులు, అణచివేత ద్వారా పరిష్కరించుకోవాలని చూడడం అవివేకం. ఆఫ్ఘనిస్తాన్‌లో 20 ఏళ్లపాటు యుద్ధం చేసి చివరికి ఏమీ చేయలేక అక్కడి నుంచి అవమానకరమైన రీతిలో అమెరికా నిష్క్రమించిన వైనం అందరికీ ఎరుకే. వియత్నాంలో అమెరికా చావు దెబ్బ తిన్న అనుభవం ఎవరూ విస్మరించరానిది. ఇప్పుడు ఇజ్రాయిల్‌ను పాలస్తీనాపై ఎగదోసి పశ్చిమాసియాలో తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి అగ్ర రాజ్యం వేస్తున్న ఎత్తులు అరబ్బు దేశ ప్రజలు తిప్పికొట్టక మానరు.

# సెప్టెంబర్‌లో రూ.1.73 లక్షల కోట్ల జిఎస్‌టి వసూళ్లు




**న్యూఢిల్లీ :**

ప్రస్తుత ఏడాది సెప్టెంబర్‌లో రూ.1.73 లక్షల కోట్ల జిఎస్‌టి వసూళ్లు అయ్యిందని మంగళవారం ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గతేడాది ఇదే నెల వసూళ్లతో పోల్చితే 6.5 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. 2024లో ఇప్పటి వరకు జిఎస్‌టి వసూళ్లు 10.1 శాతం పెరిగి రూ.9.13 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే సమయంలో రూ.8.29 లక్షల కోట్ల వసూళ్లు జరిగాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో మొత్తం జిఎస్‌టి వసూళ్లు రికార్డు స్థాయిలో రూ.2.10 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

# రెండేళ్లలో మరో 25 ఔట్‌లెట్‌లు తెరుస్తాం

### ఐస్‌బర్గ్ సిఇఒ సుహాస్ బి శెట్టి వెల్లడి

**హైదరాబాద్ :**


ఆర్గానిక్ ఐస్‌క్రీం బ్రాండ్ ఐస్‌బర్గ్ వచ్చే రెండేళ్లలో మరో 25 కొత్త ఔట్‌లెట్‌లు తెరువాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐస్‌బర్గ్ వ్యవస్థాపకులు, సిఇఒ సుహాస్ బి శెట్టి మాట్లాడుతూ.. అతి త్వరలోనే తమ 73 అవుట్‌లెట్‌ను నగరంలోని కావూరి హిల్స్‌లో ప్రారంభించనున్నామన్నారు. ఇందుకోసం రూ.70 లక్షలు వ్యయం చేస్తున్నామన్నారు. 2013లో నెల్లూరులో తొలుత 200 చదరపు అడుగుల విస్తీర్ణంలో తమ వ్యాపారం మొదలయ్యిందన్నారు. ప్రస్తుతం 64 ఫ్రాంచైజీ, 8 కంపెనీ సొంత అవుట్‌లెట్‌లను కలిగి ఉన్నామన్నారు. త్వరలోనే 9వ స్టోర్ జత కానుందన్నారు. కొత్త అవుట్‌లెట్‌ల కోసం రూ.11 కోట్ల పెట్టుబడులకు సిద్దంగా ఉన్నామన్నారు. 2025-26లో రూ.100 కోట్ల టర్నోవర్‌కు చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

# సెబీ చీఫ్‌నకు బోర్డు దాసోహం..!

## మాధబిపై ఆరోపణలను చర్చించని సభ్యులు

**ముంబయి :**

సెక్యూరిటీస్ అండ్ ఎక్సేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) బోర్డు మీటింగ్‌ను మమా అనిపించారని తెలుస్తోంది. ఆ రెగ్యులేటరీ ఛైర్‌పర్సన్ మాధబి పూరీ బుచ్‌పై వచ్చిన తీవ్ర ఆరోపణలపై సెబీ బోర్డు సభ్యులు కనీసం చర్చించకుండా.. విషయాన్ని పక్కదారి పట్టించారని స్పష్టమవుతోంది. అదానీ విదేశీ సంస్థలతో మాధబి అంటకాగారని.. పలు సంస్థల నుంచి ఇప్పటికీ ఆదాయాలను పొందుతున్నారని అమెరికన్ రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్, ప్రతిపక్షాలు తీవ్రంగా ఆరోపించాయి. హిండెన్‌బర్గ్ రిపోర్ట్ తర్వాత తొలిసారి సోమవారం జరిగిన సెబీ బోర్డు భేటీలో మాధబిపై వచ్చిన ఆరోపణలపై తీవ్రంగా చర్చించే అవకాశం ఉందని భావించగా.. అలాంటిదేమీ చర్చకే రాకపోవడం గమనార్హం. సెబీ నిబంధనలను ఉల్లంఘించి మాధబి ఐసిఐసిఐ బ్యాంక్ నుంచి ఆదాయాలను పొందుతున్నారని కాంగ్రెస్ విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. అదే విధంగా సెబీ విచారణను ఎదుర్కొంటున్న ఓ కంపెనీకి చెందిన అనుబంధ సంస్థకు మాధబి దంపతులు తమ ముంబయిలోని ఆస్తిని అద్దెకు ఇచ్చారని.. దీని వల్ల పరస్పర ఆదాయాలను పొందారని ఆరోపించింది. ఆమె భర్త ధవల్ బుచ్, వారి కన్సల్టెన్సీ సంస్థ అగోరా అడ్వైజరీకి కార్పొరేట్‌లు పలు చెల్లింపులు చేశారని విమర్శలు చేసిన విషయం తెలిసిందే. మాధబిపై వచ్చిన పరస్పర ప్రయోజనాల ఆరోపణలపై ఎలాంటి చర్చ జరగలేదని ఇద్దరు బోర్డు సభ్యులు పేర్కొన్నారు. ఇది తమలో కొంత మందిని నిరాశకు గురి చేసిందన్నారు. మాధబిపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం ఆరోపణలు చేస్తున్నప్పటికీ.. దీనిపై బోర్డు చర్య తీసుకోవడానికి పరిమిత పరిధి ఉంటుందన్నారు. ఛైర్‌పర్సన్, పూర్తికాల సభ్యులను కేంద్ర ప్రభుత్వం నియమించడమే ఇందుకు కారణమన్నారు. "ఛైర్‌పర్సన్, బోర్డు సభ్యులపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి మాత్రమే ఉంటుంది. ఒక సాధారణ కంపెనీ బోర్డు తరహాలో సెబీ ఉండదు. బోర్డు సభ్యులను తొలగించడం లేదా జరిమానా విధించడం సాధ్యం కాదు. మాధబి పరస్పర విరుద్ధ ప్రయోజనాల విషయంలో కూడా చర్యలు తీసుకోవడానిక సెబీ బోర్డుకు అధికారం ఉండదు. " అని సెబీ మాజీ ఛైర్‌పర్సన్ ఒక్కరు తెలిపారు. ప్రస్తుతం సెబీకి ఛైర్‌పర్సన్‌తో కలిపి ఎనిమిది మంది బోర్డు సభ్యులు ఉన్నారు. ఇందులో ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి అజరు సేథ్, ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ రాజేశ్వర్ రావు, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సెక్రటరీ దీప్తి గౌర్ ముఖర్జీ సభ్యులుగా ఉన్నారు. "సెబీ ఛైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా వ్యవహరించే అధికారం సెబీ బోర్డుకు లేకపోయినప్పటికీ.. వారు కనీసం ఈ అంశంపై చురుకుగా చర్చించాల్సింది. రెగ్యులేటర్ సమస్యను తప్పించుకుంటోందన్న అభిప్రాయాన్ని అధిగమించడానికి ఇది సహాయపడేది. మాధబి అన్ని ఆరోపణలను ఖండించినప్పటికీ, సెబీ బోర్డు ఒక సంస్థగా కూడా ఈ సమస్యను చర్చించి ఉండాల్సింది." అని ఇన్‌గవర్న్ రీసెర్చ్ సర్వీసెస్ వ్యవస్థాపకుడు, ఎండి శ్రీరామ్ సుబ్రమణియన్ పేర్కొన్నారు.



NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# సామ్‌సంగ్ ఎఐ ఫీచర్లు ఉచితం కాదు..!




**న్యూఢిల్లీ :**

ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ ఇటీవల తన గెలాక్సీ ఫోన్లలో ఎఐ ఫీచర్లను అందుబాటులోకి తెచ్చింది. అయితే వీటిని కొద్ది కాలమే ఉచితంగా అందిస్తామని.. ఆ తర్వాత నగదు వసూలు చేస్తామని ఆ కంపెనీ తెలిపింది. వచ్చే ఏడాది నుంచే ఇది అమల్లోకి రానుందని వెల్లడించింది. గెలాక్సీ ఎస్ 24 సిరీస్ ఫోన్లలో తొలుత ఎఐ ఫీచర్లను జోడించింది. 2025 చివరి నుంచి కొన్ని ఎఐ ఫీచర్లకు ఫీజు ఉంటుందని తాజాగా స్పష్టం చేసింది.

# ఏడాదిలో రెండు లక్షలు పెరిగిన విక్రేతలు

### అమెజాన్ సేల్స్ డైరెక్టర్ గౌరవ్ వెల్లడి

హైదరాబాద్ : గడిచిన ఏడాది కాలంలో దేశ వ్యాప్తంగా తమ వేదికలో కొత్తగా రెండు లక్షల మంది విక్రేతలు పెరిగారని అమెజాన్ సేల్స్ డైరెక్టర్ గౌరవ్ భాట్నగర్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతేడాది 14 లక్షల మంది విక్రేతాలు ఉండగా.. ఈ ఏడాది 16 లక్షలకు చేరారని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే 55వేల మంది అమ్మకందారులు ఉన్నారన్నారు. అన్ని కేటగిరీలపై విక్రయ ఫీజులను 3-12 శాతం వరకు తగ్గించామన్నారు. అమెజాన్ గ్రేట్ ఇండియన్ సేల్‌లో అదే రోజు 10 లక్షల ఉత్పత్తులను, తర్వాత రోజు 40 లక్షల ఉత్పత్తులను డెలివరీ చేస్తున్నామన్నారు. ఈ సేల్‌కు విశేష స్పందన లభిస్తుందన్నారు.

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి : షేక్ సైదా

ప్రధాని సంపన్నుల చేతిలో సాధనంగా : టి నాగలక్ష్మి

నిరుద్యోగం,ద్రవ్యోల్బణం గురించి ఏందుకు మాట్లాడరు : పోలు మరియమ్మ




బ్యూరో ఇంచార్జీ(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

బుధవారం నాడు ఒంగోలు కలెక్టరేట్ ఆవరణలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా " ఓ మహాత్మ బిజెపి ఫాసిస్ట్ శక్తుల నుండి భారతదేశాన్ని కాపాడు " అనే నిరసన ర్యాలీ కార్యక్రమంలో భాగంగా వామపక్ష పార్టీలైన కామ్రేడ్లతో కలసి కాంగ్రెస్ పార్టీ నిరసనలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సైదా మాట్లాడుతూ విశాఖ ఉక్కు,ఆంధ్రుల హక్కు అని నినదించి సాధించిన ఈ సంస్థను కచ్చితంగా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోనే పెట్టాలని కేంద్ర ప్రభుత్వం అన్నిరకాలుగా ప్రయత్నిస్తున్నదంటూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా మోదీ పాలన పైఅసంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఒంగోలు కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షురాలు టి నాగలక్ష్మి మాట్లాడుతూ దేశంలోని కొంతమంది సంపన్న వ్యాపారవేత్తలకు ప్రధాని మోడీ ఒక సాధనంగా మారారని విమర్శించారు.వారందరి బ్యాంకు రుణాలను మాఫీ చేస్తారని ఆమె ఆరోపించారు. తదుపరి కాంగ్రెస్ పార్టీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పోలు మరియమ్మ మాట్లాడుతూ ప్రధాని ఎప్పుడూ నిరుద్యోగం,ద్రవ్యోల్బణం గురించి మాట్లాడరని,కానీ ఒలింపిక్స్ గురించి మాట్లాడటం,నీటి అడుగున పూజలు చేయడం మాత్రమే కనిపిస్తుందని ఆమె ఎద్దేవ చేశారు.'ఇప్పటివరకు 20-25 మందికి ప్రధాని మోడీ రూ.16 లక్షల కోట్లను ఇచ్చారు.కానీ దేశంలోని రైతుల గురించి ఎన్నడూ ఆయనకు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అంతేకాకుండా ప్రధాని మోదీతో పాటుగా భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రంలోని బీజేపీ, ఆర్ఎస్సెస్ ప్రయత్నిస్తున్నాయని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్,జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శన రవి,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి, జిల్లా పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, ఒంగోలు మండల పార్టీ అధ్యక్షుడు తేలగతోటి బుజ్జి,వింజనం వెంగయ్య,జిల్లా సేవాదళ్ మాజీ అధ్యక్షులు కొప్పోలు సుబ్బారావు,యువ నాయకులు గిడ్విన్,జిల్లా ముస్లిం మైనార్టీ నాయకుడు సాజిద్ ఖాన్ విద్యార్థి యువజన మహిళా నాయకులు,కామ్రేడ్లు పాల్గొన్నారు.

# ప్రశాంత్ కిశోర్ పార్టీ పేరు " జన్ సురాజ్ "

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్గా "మనోజ్ భారతిని"

అధికారంలోకి రాగానే గంటలో మద్యపాన నిషేధం ఎత్తివేత...

బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

ప్రశాంత్ కిషోర్ రాజకీయ పార్టీ జన్ సురాజ్ ను ప్రారంభించారు.రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ పొలిటికల్ పార్టీని ప్రారంభించారు. బుధవారం నాడు బిహార్ పట్నాలోని వెటర్నరీ కాలేజీ మైదానంలో జరిగిన కార్యక్రమంలో ఆయన తన పార్టీ జన్ సురాజ్ను అధికారికంగా ప్రకటించారు.కేంద్ర మాజీ మంత్రి దేవేంద్ర ప్రసాద్ యాదవ్,మాజీ దౌత్యవేత్త పవన్ వర్మ,మాజీ ఎంపీ హస్సన్ సమక్షంలో ప్రారంభించిన ప్రశాంత్,మాజీ ఐఎఫ్?ఎస్? అధికారి మనోజ్ భారతిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్గా నియమించారు. విద్య, ఉపాధి అవకాశాల ప్రాధాన్యాల గురించి బిహారీలకు వివరించి ఓట్లు అడుగుతామని ప్రశాంత్ కిశోర్ తెలిపారు.

'ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థగా మారుస్తా' : పీకే....

జన్? సురాజ్ పార్టీ అధికారంలోకి వస్తే బిహార్?లో మద్యపాన నిషేధాన్ని ఎత్తివేస్తామని పీకే ప్రకటించారు.బిహార్?ను ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు రానున్న పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు అవసరమని చెప్పారు. ఈ మద్యపాన నిషేధం ఎత్తివేయడం ద్వారా వచ్చిన సొమ్మును బడ్జెట్?కు,నేతల భద్రత,రోడ్లు,నీళ్లు, విద్యుత్?కు మళ్లించమని తెలిపారు. బిహార్? విద్యా వ్యవస్థ నిర్మాణానికి మాత్రమే ఖర్చు చేస్తామని హామీ ఇచ్చారు.మద్యపాన నిషేధం వల్ల ఏటా రూ.20 వేల కోట్ల ఖజానాకు నష్టం వాటిల్లుతోందని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే గంటలో మద్యపానం పై ఉన్న నిషేధాన్ని తొలగిస్తామని ప్రశాంత్ కిశోర్ తెలిపారు.ప్రత్యేక హోదా పై నినాదాలు సరిపోవని జేడీయూను ఉద్దేశించి అన్నారు.



# అవినీతి అధికారుల అండదండలతోనే రేషన్ మాఫియా..?

అవును..! మేమంతా సిండికేట్ అయ్యాం..?

జెండా మారిన..?అక్రమ దందా ఆగట్లేదు..?

ప్రకాశంజిల్లాలో జోరుగా రేషన్ బియ్యం అక్రమ దందా..?

అక్రమ కొనుగోలు..పాలిష్ చేసి మార్కెట్లో విక్రయాలు..!

నిద్రవస్థలో జిల్లా అధికారయంత్రంగం..?

అక్రమాల్లో డీలర్లదే కీలక పాత్ర..!

లబ్ధిదారుల నుంచి సేకరిస్తున్న చిరువ్యాపారులు..?

బ్యూరో ఇన్చార్జి(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త





ప్రకాశంజిల్లాలో సబ్సిడీ రేషన్ బియ్యం అక్రమ దందా జోరుగా సాగుతున్నది. కొన్ని రైస్మిల్లుల కేంద్రంగా ఈ దందా నడుస్తున్నప్పటికీ,సంబంధిత శాఖాధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.పెద్ద తిమింగలాలను వదిలిపెట్టి చిన్న చేపలను పట్టుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి.అక్రమ రేషన్ బియ్యం రైస్ మిల్లులకే గాకుండా ఇతరత్రా మధ్య దళారులు రైలు మార్గం గుండా చెన్నై,మహారాష్ట్ర, డిల్లీ, కర్ణాటక, తమిళనాడు వంటి ప్రాంతాలకు తరలిస్తున్నారు.ఈ దందాతో ఆయా వర్గాలు లక్షలాధి రూపాయలు ఆర్జిస్తున్నారు. అధికారులకు కూడా పెద్ద ఎత్తున ముడుపులు ముడుతున్నాయనే ప్రచారం జరుగుతున్నది.రైస్ మిల్లర్లు మాత్రం ఆ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి తిరిగి పౌరసరఫరాల శాఖకే లెవీ కింద ఇస్తున్నారని తెలుస్తున్నది.ఈ బియ్యాన్ని పాస్ చేసే విషయంలో సంబంధిత శాఖాధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని సమాచారం.పేదల కడుపు నింపాల్సిన రేషన్ బియ్యం డీలర్ల నుంచి దళారులకు,దళారుల నుంచి మిల్లర్లకు వెళ్ళిపోయి.చివరికి పెద్దపెద్ద వ్యాపారుల జేబులు నింపుతోంది.రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తూ ఏటా అక్రమార్కులు కోట్లాదిరూపాయలు దోచేసుకుంటున్నారు.ఈ దశల్లో ఎక్కడా కూడా ప్రభుత్వం విధించిన నియమనిబం ధనలను పాటించేవారు ఉండరు.అయినా అలాంటి అక్రమార్కుల కొమ్ముకాస్తూ కొంతమంది అధికారులు, సిబ్బంది సైతం అవినీతికి తెరతీస్తుండడంతో ఆ పెద్దల అక్రమార్జనకు వీరు కూడా దారులు తీసినట్లవుతోందని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకు చేరాల్సిన బియ్యాన్ని దొడ్డిదారిన మిల్లులకు చేర్చి,అక్కడ వాటికి మళ్ళీ పాలిష్పెట్టించి రక రకాల బ్రాండ్ల పేరుతో మార్కెట్లోకి తీసుకొచ్చి అమ్ముకుంటూ ప్రభుత్వానికి కుచ్చుటోపీ పెట్టేస్తున్నారు.ధనాశాపరులైన కొంతమంది అవినీతి అధికారుల అండదండలతో జరుగుతున్న ఈ అక్రమ వ్యాపారం నేటికీ జోరుగా సాగుతూనే ఉంది.ప్రకాశంజిల్లాలో గల కొన్ని రైసుమిల్లులు,ముఖ్యంగా మార్కాపురం పట్టణంలో నుండి రేషన్ మాఫియా బడా నేత రేషన్ బియ్యంతో తన సామ్రాజాన్ని విస్తరించుకున్నట్లుగా విశ్వసనీయ సమాచారం.అంతేకాకుండా చీమకుర్తి,సంతమా గులూరు,కనిగిరి, గిద్దలూరు ,చీరాల,యర్రగొండపాలెం మొదలగు ప్రాంతలలో యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఈ యొక్క ప్రాంతలలోని రైసుమిల్లులు ఈ అక్రమవ్యాపారానికి కేంద్రంగా మారిపోయాయని తెలుస్తోంది.పేదలకు ప్రభుత్వం పంపిన రేషన్ బియ్యాన్ని సేకరించి,మిల్లులో సైగ్గా దాచిపెట్టి నిల్వలు పేర్చుకుని,ఆ తర్వాత సందుచూసుకుని పాలిష్ పెట్టించి వాటిని కొత్తసంచుల్లో కొత్త బ్రాండ్ల పేరుతో ఎక్కువ ధరలకు అమ్మేసు కుంటుండడం కొంతమంది మిల్లర్లకు వెన్నతో పెట్టిన విద్య.ఏళ్ళ తరబడి ఈ దందా ఇలా సాగుతున్నా పట్టించుకునే నాధులు లేకపోవడంతో అక్రమార్కులు ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తూ,పేదల బియ్యం దోచుకుంటూ అక్రమంగా కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.జిల్లా కలెక్టర్ తదితర ఉన్నతాధికారులు ఇకనైనా ఈ అక్రమార్కుల పై కొరడా ఝుళిపించకుంటే ఈ అక్రమాలకు ఇక అడ్డుఅదుపూ ఉండనే ఉండదని ప్రజలు భావిస్తున్నారు.

## అక్రమాల్లో డీలర్ల పాత్ర..

రేషన్ బియ్యం అక్రమాల్లో డీలర్ల పాత్ర కీలకం కొన్ని చోట్ల డీలర్లే బియ్యం వ్యాపారం చేస్తున్నారు.రేషన్ డీలర్లే అక్రమార్కులతో చేతులు కలిపి రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు.సంభందిత అధికారులకు ముడుపులు చెల్లించి తిరిగి డీలర్షిప్ తీసుకుంటున్నారు.మొత్తానికి రేషన్ అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది.

## బియ్యం తరుగుతోనే అవినీతి మొదలు..!

పేదలకు సరఫరా చేస్తున్న బియ్యం తరుగు రేషన్ కార్డుదారులకు శాపంగా మారింది.ప్రభుత్వం చౌక ధరల దుకాణం ద్వారా కార్డుదారులకు ప్రతినెల ఒక్కొక్కరికి కిలోకి రూ.12/- చొప్పున బియ్యం అందిస్తోంది.మండల స్థాయి నిల్వ కేంద్రం నుంచి పంపిణీ బియ్యం బస్తాల్లో తక్కువ బరువు ఉంటోంది. క్వింటాల్ పై దాదాపు ముదు,నాలుగు కిలోల తరుగును భరించాల్సివస్తోంది.ఈ ప్రభావం పరోక్షంగా రేషన్ కార్డుదారుల పై పడుతోంది.

# గాంధీ జీవితం ప్రపంచానికి స్ఫూర్తిదాయకం : షేక్ సైదా

విలువలకే కట్టుబడిన జననేత " శాస్త్రి" : శ్రీపతి ప్రకాశం

గాంధీకి "మహాత్మా" బిరుదును ఠాగూర్ ఇచ్చారు : టీ నాగలక్ష్మి

గాంధీ జీవితంలో శుక్రవారం ఓ ప్రత్యేకత : పోలు మరియమ్మ

గాంధీ రెండో చెప్పు కూడా విసిరాడు : షేక్ రసూల్

బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త



ఒంగోలులో బుధవారం నాడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేతృత్వంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జీవితం ప్రపంచానికి స్ఫూర్తిదాయకం.అహింసా మార్గంలో నడిచి విజయాన్ని సాధించవచ్చని ఆయన నిరూపించిన విధానం అనేకమందిలో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చింది అంటూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా పేర్కొన్నారు.తదుపరి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ జీవితాంతం విలువలకే కట్టుబడిన జన నేత లాల్ బహదూర్ శాస్త్రి అంటూ చేతిలో దేశ ప్రధాని,కేంద్ర హోంశాఖ మంత్రి వంటి అత్యున్నత పదవులు ఉన్నా..ఎలాంటి హంగులు,ఆర్బాటాలకు పోకుండా ఊపిరి ఉన్నంత కాలం అతి సాధారణ జీవితమే గడిపిన ఒక మహా నేత లాల్ బహదూర్ శాస్త్రి అంటూ ఆయన కొనియాడారు.అనంతరం ఒంగోలు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు టీ నాగలక్ష్మి మాట్లాడుతూ గాంధీకి "మహాత్మా" బిరుదును రవీంద్రనాథ్ ఠాగూర్ ఇచ్చారు.ఒకసారి గాంధీ ఠాగూర్ను "నమస్తే గురుదేవ్" అని సంబోధించగా,ఠాగూర్ "నేను గురుదేవ్ అయితే మీరు మహాత్ముడు"అని బదులిచ్చారంటూ ఆమె తెలిపారు.తదుపరి కాంగ్రెస్ పార్టీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ మహిళావిభాగ అధ్యక్షురాలు " పోలు మరియమ్మ " మాట్లాడుతూ మహాత్మగాంధీ శుక్రవారం పుట్టారు,శుక్రవారం మరణించగా,భారతదేశానికి స్వాతంత్ర్యం కూడా శుక్రవారం వచ్చింది అంటూ చరిత్రను ఓసారి ఆమె గుర్తు చేశారు.చివరగా జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్ మాట్లాడుతూ గాంధీజీ ఒకసారి రైలు దిగుతుండగా గాంధీ కాలికి ఉన్న ఒక చెప్పు ట్రాక్ మీద పడిపోయింది.వెంటనే ఆయన మరో చెప్పును కూడా పడేశారు.దాని వెనుక ఉద్దేశ్యం ఏమిటంటే ఎవరికైతే ఒక చెప్పు దొరికితే,ఆ వ్యక్తికి రెండో చెప్పు కూడా ఉపయోగపడాలన్నే మంచి ఉద్దేశం కలదు అంటూ ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శన రవి,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి,జిల్లా పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్,ఒంగోలు మండల పార్టీ అధ్యక్షుడు తేలగతోటి బుజ్జి,వింజనం వెంగయ్య,జిల్లా సేవాదళ్ మాజీ అధ్యక్షులు కొప్పోలు సుబ్బారావు,యువ నాయకులు గిడ్విన్,జిల్లా ముస్లిం మైనార్టీ నాయకుడు సాజిద్ ఖాన్ విద్యార్థి యువజన మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# నేర నియంత్రణ నేరస్తుల పై నిఘా నేత్రాల ఏర్పాటు : ఎస్సై మహేంద్ర

వ్యాపారుల స్వచ్ఛంద సహకారంతో 35 కెమెరాలు ఏర్పాటు...

శాంతి భద్రతల పరిరక్షణకి ప్రజలు సహకరించాలి...సింగరాయకొండ ఎస్సై

మహేంద్ర విజ్ఞప్తి

బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

సింగరాయకొండ కూడలి గ్రామంలో నేరాల నియంత్రణ,చెడునడక గల,నేర స్వభావం కలిగిన అనుమానాస్పద వ్యక్తుల పై నిఘా కోసం వ్యాపారుల సహకారంతో సింగరాయకొండలో పోలీస్ పర్యవేక్షణ లో 35 నిఘా నేత్రాలను ( కెమెరా) ఏర్పాటు చేసినట్లు ఎస్సై మహేంద్ర పేర్కొన్నారు.బుధవారం నాడు ఆ మేరకు ఆయన సింగరాయకొండ ప్రధాన కేంద్రాలలో ఏర్పాటు చేసిన నిఘా నేత్రం నూతన ( కెమెరా) లను ఆయన స్వయంగా పరిశీలించారు.గతం లో కూడా నిఘా వ్యవస్థకి ఈ విధానం ఎంతగానో ఉపయోగపడిందని ఆ విధంగానే మరమ్మత్తులకు లోనైన నిఘా నేత్రం కెమెరాల స్థానంలో సింగరాయకొండ వ్యాపారుల స్వచ్ఛంద సహకారంతో ప్రత్యేకంగా 35 నిఘా కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు ఈయన పేర్కొన్నారు.కూడలి గ్రామంలో జాతీయ రహదారి,రైల్వే స్టేషన్,బస్టాండ్ కేంద్రంగా నేరాలకు పాల్పడిన వ్యక్తులు సులువుగా తప్పించుకు పోయే అవకాశం ఉంటుందన్ని, నేరాలను అరికట్టి నేరస్తుల నుండి ప్రజలకు భద్రత కల్పించేందుకు ఈ నిఘా నేత్రాలు నేర నియంత్రణ,నేరస్తుల కదలికలు, గుర్తింపునకు యంతగానో ఉపయోగ పడతాయని ఎస్సై మహేంద్రతెలిపారు.ప్రజలు ప్రయాణీకులు,వాహన దారులు పోలీస్ కి సహకరించాలని ఆయన కోరారు.నిఘా నేత్రాల ఏర్పాటులో సింగరాయకొండ పోలీస్ సిబ్బంది సహకరించారని ఆయన పేర్కొన్నారు.



Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
గురువారం 03-10-2024
05



# ఘనంగా దోర్నాల పోలీస్ స్టేషన్లో మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 2.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాల పోలీస్ స్టేషన్లో మహాత్మా గాంధీ,లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మహాత్మా గాంధీ,లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు ఎస్ ఐ.వి. మహేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వి. మహేష్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ155 వ జయంతిని, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నామన్నారు.గాంధీ చేసిన సేవలను గురించివివరించారు.ఈ కార్యక్రమంలోఏఎస్ఐ.రమణారెడ్డి,రైటర్ మోహన్,పోలీస్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా రోగులకు బెడ్లు పాలు పంపిణీ

### ముస్లిం మైనార్టీ పరిరక్షణ హక్కుల సమితి అధ్యక్షులు పూల బాబు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 2.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లోని ప్రభుత్వ వైద్యశాలలో ముస్లిం మైనార్టీ పరిరక్షణ హక్కుల సమితి అధ్యక్షులు పూల బాబు. ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని రోగులకు బెడ్లు పాలు బుధవారం పంపించేశారు.ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ పరిరక్షణ హక్కుల సమితి అధ్యక్షులు పూల బాబు మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా పేద ప్రజలకు,రోగులకు బెడ్లు పాలు పంపించేశామన్నారు.ఈ విధంగా పేద ప్రజలకు సేవ చేయడమునాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.అన్నదాన కార్యక్రమం,చలివేంద్రాలు,తదితర సేవా కార్యక్రమాలను పేద ప్రజల కొరకు సేవలు అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు పూల బాబు, మహబూబ్ భాష,అబ్దుల్ కరీం, నూరు బాషా, యూనిస్ భాష, వైయస్ఆర్సీపీ నాయకులు జి లాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఆశయాలను సాధిద్దాం



ఎమ్మిగనూరు నీలగిరి వార్త (2 అక్టోబర్)

వైయస్ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని పట్టణంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వైయస్ఆర్ సిపి నాయకులు. రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై రుద్ర గౌడ్ , మాట్లాడుతూ బాపూజీ సత్య, అహింసల మార్గ జ్యోతి.. స్వదేశీ ఉద్యమంతో బ్రిటీష్ వారిని వణికించిన ధీశాలి. ఉప్పు సత్యాగ్రహంతో దండి యాత్రను దండయాత్రగా ముందుకు నడిపిన అధినేత జాతి పిత మహాత్మా గాంధీజీ అని గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యానికి గత ప్రభుత్వం కృషి చేసిందన్నారు.జగన్ ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో,మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, పట్టణ అధికార ప్రతినిధి సునీల్ కుమార్, మాజీ రాష్ట్ర షాప్ నెట్ చైర్మన్ మాచని వెంకటేష్, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ కొమ్ము రాజు,కౌన్సిలర్లు, రాజారత్నం, డిష్ కేశవరెడ్డి, సుధాకర్, వెంకటాపురం బజారి,మాక్ శివ ప్రసాద్, కో ఆప్షన్ మెంబర్ అబ్రార్, ఇన్చార్జులు, పాల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు



ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతి నిది

జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలో హెూప్ మినిస్ట్రీస్ వారు నిర్వహించిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొనడం జరిగింది హెూప్ మినిస్ట్రీస్ యొక్క చైర్మన్ మరియు ప్రెసిడెంట్ వారిని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సన్మానించారు. మహిళలు స్వయం ఉపాధి కల్పించాలని ఒక సంకల్పంతో హెూప్ మినిస్ట్రీస్ వారిని సంప్రదించి మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్స్ పంపిణీ చెయ్యడం జరిగింది మహిళలు స్వయంకృషితో ముందుకు సాగాలని ఎమ్మెల్యే తెలిపారు.

# గోవిందమ్మకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం

### - శాంతియుతంగా రిలే నిరాహార దీక్ష ప్రారంభం





ఎమ్మిగనూరు నీలగిరి వార్త (2 అక్టోబర్ )

పట్టణంలోని స్థానిక సోమప్ప సర్కిల్ నందు గోవిందమ్మ కు న్యాయం జరిగే వరకు రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తామనిప్రజా సంఘ నాయకులు బి ఎస్ ఎస్ రాష్ట్ర ప్రెసిడెంట్ అమరేష్, బీఎస్పీ పార్టీ జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, మాల మహా నాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న, ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల రంగన్న అలి యాస్ నేపాల్ , నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు చార్లెస్, ప్రసన్న, మాల మహానాడు నాయకులు గడ్డం హుసేని, నర్సప్ప, మధుబాబు, సమతా సైనిక్ దళ్ రాయలసీమ నాయకులు సి.రంగయ్య, బీఎస్పీ పార్టీ నాయకులు సామెల్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ మహిళ నాయకురాలు బతుకమ్మ నాయకులు అన్నారు. ముందుగా సోమప్ప సర్కిల్ నుండి అంబేద్కర్ విగ్రహంవరకు ర్యాలీగా వెళ్లి, అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించి , సోమప్ప సర్కిల్లో రిలే నిరాహార దీక్ష ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కల్లుకుంట గ్రామంలో గోవిందం పై జరిగిన సంఘటనపై రాష్ట్ర నాయకులు, జిల్లా ఎస్పీ, కలెక్టర్, హెూం మినిస్టర్, మానవ హక్కుల కమిషన్ లు వచ్చేంతవరకు పోరాడతామని డిమాండ్ చేశారు. గోవిందమ్మ న్యాయం జరగడం కోసం మా ప్రాణ త్యాగానికైనా సిద్ధమని తెలిపారు. అధికారులు ప్రోత్సహించిన వాళ్లపై కేసులు కచ్చితంగా కట్టాలని, చార్ సీట్లో మిగిలిన వారిని చేర్చి అరెస్టు చేసేంతవరకు శాంతియుతంగా పోరాటం చేస్తామని తెలియజేశారు. లేనిపక్షంలో ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు.

# గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు




పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 2:

మండల కేంద్రమైన పెద్దోర్నాలోని, దోర్నాల మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మ గాంధీ 155 వ జయంతిని మేజర్ పంచాయతీ గ్రామ సర్పంచి చిత్తూరి. హారిక. ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంపీడీవో నాసర్ రెడ్డి, పంచాయతి సర్పంచి చిత్తూరి.హారిక. పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు. సుధాకర్ రెడ్డి,జనసేన పార్టీ మండల అధ్య క్షులు కేతి. వెంకట మురళి,చంటి. టిడిపి నాయకులు, జనసేన, బిజెపి, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.గ్రామ సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహాత్మా గాంధీ జయంతి ని పురస్కరించుకొని దోర్నాల గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు శాలలతో సర్పంచి చిత్తూరి. హారిక. పంచాయతీ కార్యదర్శి మోహన్ రావులు ఘనంగా సన్మానించారు.

# శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో బతుకమ్మ సంబరాలు

- వందలాదిగా ముస్తాబు చేసి తీసుకొచ్చిన బతుకమ్మలు
- ఆడి పాడిన మహిళలు
- దేవాలయంలో బతుకమ్మలతో మహిళలు
- కోలాహాలంగా జరిగిన ఎంగిలిపువ్వు బతుకమ్మ
- బతుకమ్మ పాటలతో నృత్యాలు చేసిన మహిళలు
- ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ
- అల్పాహారం పంపిణీ







దేవరకొండ నీలగిరి వార్త

దసరా పండుగకు ముందు అమావాస్య రోజు నుండి మొదలైన ఎంగిలిపువ్వు బతుకమ్మ దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి సేవ ట్రస్ట్ దేవాలయంలో మహిళలు తీరక పువ్వులతో రంగురంగుల అలంకరణలతో భారీగా బతుకమ్మలను తీసుకువచ్చి దేవాలయంలో పూజలు నిర్వహించి బతుకమ్మలను ఆడారు. ఈ సందర్భంగా దేవాలయ గౌరవ అధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి ,అధ్యక్షులు పెండెంకారు నాగేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి సోమ నరేందర్, కోశాధికారి చిలువేరు శ్రీనివాసులు, బతుకమ్మ ఏర్పాట్లను చేసి మాట్లాడుతూ బతుకమ్మ అంటే తెలంగాణలోనే మహిళల గొప్ప పండుగ అని అన్నారు. మహిళలు అత్యంత గొప్పగా పువ్వులను పేర్చి బతుకమ్మలను చేసి సంతోషాలతో ఆనందాల మధ్యన జరుపుకునేగొప్ప పండగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ సాంప్రదాయాలకు సంస్కృతికి ప్రతిబింబంగా మారిన బతుకమ్మ అనాదిగా తొమ్మిది రోజులు దసరాకు పల్లెల్లో పట్టణాలలో దేవాలయాలలో చిన్న పెద్ద తేడా లేకుండా కులమతాలకు అతీతంగా జరుపుకునే గొప్ప పండుగని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యవర్గ సభ్యులు మహిళా సంఘం నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు అనంతరం భక్తులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు.

# ఘనంగా మిర్యాలగూడలో గాంధీ జయంతి





నీలగిరి వార్త / అక్టోబర్ 2 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి లి.. కాంగ్రెస్ నాయకులతో కలసి గాంధీ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు...

అనంతరం కాలినడకన వెళ్లి పట్టణంలోని లిగాంధీ విగ్రానికి డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ చైర్మన్ , రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు,పలు స్వచ్ఛంధసంస్థలు, కాంగ్రెస్ నాయకులుతోకలసిపూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నేను నా మిర్యాలగూడలో నిర్వహిస్తున్న ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా కంపోస్టబుల్ కవర్స్ ప్రారంభించారు . అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో డాక్టర్స్తో కలసి గాంధీ చిత్ర పటానికి నివాళులు అర్పించి కంపోస్టబుల్ కవర్స్ ప్రారంభించారు..

అనంతరం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరంలో పాల్గొని రక్త దాతలను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సత్యా గ్రహమే ఆయుధంగా , అహింసా మార్గంలో పోరాడి మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మన జాతి పిత మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా వారి ఆశీర్వాదాలతో , వారి ఆదర్శంగా ఈరోజు మన మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ ప్రారంభించడం ,స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమం నిర్వహించడం చాలా గర్వంగా, చాలా సంతోషంగా ఉందన్నారు...

ఐకమత్యంతో కూడిన మంచి సమాజాన్ని నిర్మించేందుకు నాతో ఇక్కడికి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .

# ఎక్సైజ్ ప్రొహిబిషన్ స్టేషన్ సీఐగా నియమితులైన రమేష్ రెడ్డి



ఎమ్మిగనూరు నీలగిరి వార్త (2 అక్టోబర్)

ఎమ్మెల్యే స్వగృహం నందు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసిన ఎక్సైజ్ ప్రొహిబిషన్ స్టేషన్ సీఐ రమేష్ రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ స్టేషన్ పరధిలోని నిషేధిత అక్రమ రవాణా, వ్యాపారానికి అడ్డుకట్ట వేస్తూ, ప్రభుత్వ నిబంధనలు పాటించి ప్రజల మన్ననలు పొంది ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొని రావాలని కోరారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఎస్ ఐ.వి.మహేష్



పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 2.

మండల కేంద్రమైన పెద్దదోర్నాలోని నటరాజ్ సెంటర్లో బుధవారం ఎస్సై వి. మహేష్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ.వి.మహేష్ మాట్లాడుతూ వాహన ఛోదకులు లైసెన్సు లేకుండా, వాహనాలు నడిపిన, మద్యం సేవించిన, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన వాహనానికి సంబంధించిన కాగితాలు లేకున్నా కేసు నమోదు చేస్తామని ఎస్సై వి. మహేష్ అన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరిస్తే ఎలాంటి ప్రమాదము, జరగకుండా చూస్తామని ఎస్ ఐ.వి.మహేష్ అన్నారు.




నేడు గాంధీ జయంతి శుభ సందర్భంగా మహాత్మ గాంధీ బస్సు స్టేషన్లో పూల మాలతో అంజలీ గటిస్తున్న హైదరాబాద్ మరియు గ్రేటర్ హైదరాబాద్ జోన్స్ ఎగ్జికుటివ్ డైరెక్టర్ సీ.వినోద్ కుమార్ మరియు మహాత్మా గాంధీ బస్ స్టేషన్ సీ.ఆర్.ఎమ్.శ్రీనివాస్.

## వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనింటి నరసింహులు ఎన్నిక




**జహీరాబాద్ నీలగిరి వార్త 02:**
వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొన్నింటి నరసింహులు ఎన్నిక అయ్యారు. సెప్టెంబర్ 28 సంగారెడ్డి పట్టణంలో సంఘం జిల్లా 3వ మహాసభలు జరిగాయి. ఈ మహాసభల్లో నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన జిల్లా కమిటీలో జహీరాబాద్ డివిజన్ నుండి సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శిగా ఏం.రాజ్ కుమార్, అష్వక్, శోభమ్మ, బిస్మిల్లా, జిల్లా కమిటీ సభ్యులుగా మచ్చేందర్, శివరాజ్, వాజిద్ తదితరులు ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా కొన్నింటి నరసింహులు మాట్లాడుతూ జిల్లాలో వికలాంగులు ఎదురుకుంటున్న 23 రకాల సమస్యలపై తీర్మానం చేయడం జరిగింది. ఈ తీర్మానాల అమలు కోసం ఉద్యమం చేస్తానని తెలిపారు. పెన్షన్ పెంపు, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్, స్వయం ఉపాధి రుణాలు, చట్టాల అమలుకోసం పోరాటాలు చేస్తామని అన్నారు. హక్కుల సాధన కోసం వికలాంగులు ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వికలాంగులకు చేరే విదంగా కృషి చేస్తానని అన్నారు. వికలాంగుల చట్టలపై అవగాహనా కల్పించి చైతన్యం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం వికలాంగులకు సమాన అవకాశాలు కల్పించాలని అన్నారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయాని అన్నారు.

## ఫోన్ పే చేస్తానని 5 వేలు మోసం చేసిన వ్యక్తి రిమాండ్

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 02:**



మెదక్ జిల్లా అల్లాదుర్గ్ మండలం ముస్లాపూర్ గ్రామానికి చెందిన బేగరి అరవింద్ తండ్రి రాములు అనే వ్యక్తి తేది 14-09-2024 నాడు మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ కు ఎదురుగా గల ఎస్బిఐ ఎటిఎం వద్ద 5000/- రూపాయలు డిపాజిట్ చేయడానికి వచ్చిన ఒక వ్యక్తి(ఫిర్యాది) దగ్గర నాకు నగదు అవసరం ఉంది.ఫోన్ పే చేస్తా అని డబ్బులు తీసుకుని ఫోన్ పే చేయకుండా మోసం చేసిన వ్యక్తి బేగరి అరవింద్ తండ్రి రాములు గ్రామం ముస్లాపూర్ మండలం అల్లాదుర్గ్ ని బుధవారం నాడు అరెస్టు చేయనైనది.ఏటీఎం సెంటర్ల దగ్గర డిపాజిట్ చేయడానికి వచ్చిన వ్యక్తులను నమ్మించి డబ్బులు పంపిస్తానని చెప్పి వారి దగ్గర డబ్బులు తీసుకొని వారికి డబ్బులు వచ్చినట్టుగా తప్పుడు మెసేజ్ పంపుతాడు.ఇతనిపై గతంలో నాలుగు వివిధ పోలీస్ స్టేషన్ లలో కేసులు ఉన్నాయని మెదక్ టౌన్ సిఐ తెలిపారు. బుధవారం రోజు ఇట్టి నేరస్తున్ని జ్యుడీషియల్ రిమాండ్ కై కోర్టుకు పంపనైనదని ఆయన అన్నారు.ఏటీఎం దగ్గర డిపాజిట్ చేయడానికి గానీ డబ్బులు తీసుకోవడానికి గానీ వచ్చినప్పుడు అపరిచితుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండగలరు.ఇట్టి విషయం మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపినారు.

## నీట్, యూ జి - 2024 ఫలితాల్లో సత్తా చాటిన టి జి ఎం ఆర్ జె ఎస్ హాస్టల్ బాలికలు

### టి జి ఎం ఆర్ జె ఎస్ అల్గోల్ -1 జహీరాబాద్ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ రూబీన బేగం....




**జహీరాబాద్ నీలగిరి వార్త 02:**
ప్రభుత్వ మైనారిటీ రెసిడెన్షియల్ హైస్కూల్, జూనియర్ కళాశాల బాలికల - 1 అల్గోల్ జహీరాబాద్ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ రూబీన బేగం బుధవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. వారు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ అండ్ సొసైటీ టి జి ఎం ఆర్ జె ఎస్ కి చెందిన 206 మంది విద్యార్థులు 2024, యు జి, నీట్ లో పాల్గొన్నారని తెలిపారు. 137 మంది విద్యార్థులు (85 మంది బాలురు, 52 మంది బాలికలు) విజయవంతంగా అర్హత సాధించారన్నారు. మొదటి దశ కౌన్సెలింగ్‌లో 22 మంది విద్యార్థులు ఎం బి బి ఎస్ మెడికల్‌లో ఉచిత సీట్లు పొందారు. రెండవ మూడవ దశ కౌన్సెలింగ్‌లో అదనంగా 50 ఎం బి బి ఎస్ సీట్లు మా క్యాంపస్‌లో విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని భావిస్తున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. (07 మంది బాలికలు విద్యార్థులు ఉచిత ఎం బి బి ఎస్ సీట్లు పొందారని తెలిపారు. ఈ సందర్భంగా అల్గోల్ బాలికల-1 లో గల విద్యార్థులను అభినందిస్తూ టి జి ఎం ఆర్ జె ఎస్ ఇన్స్టిట్యూట్‌లలో చేరి తమ పిల్లల భవిష్యత్తును ఉజ్వలంగా మార్చాలని ఆకాంక్షించారు.

## అసభ్యకర పోస్టులపై చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐకి ఫిర్యాదు

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 02:**



రాష్ట్ర అటవీశాఖ,దేవాదాయ శాఖ మంత్రి వర్యులు మంత్రి కొండా సురేఖ గత రెండు రోజుల క్రితం దుబ్బాక నియోజకవర్గంలోని ఒక ఫంక్షన్ హాల్ నందు కాంగ్రెస్ ప్రభుత్వం పటిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 6 గ్యారెంటి పథకాలపై అలాగే కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి విచ్చేసిన వారిపై సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ అభిమానుల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర అటవి శాఖ మంత్రి పై అసభ్యకరమైన పోస్టులు పెట్టిం చడమే కాకుండా,అట్టి పోస్టులను ప్రోత్సహించినటువంటి మాజీ మంత్రి వర్యులు తారక రామారావు,హరీష్ రావులపై శాఖ పరమైన చర్యలు తీసుకోగలరని మెదక్ పట్టణ సిఐ కి మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మోల్ సాబ్, మాజీ కౌన్సిలర్ మేకల రవి,నాగిరెడ్డి ఫిర్యాదు చేశారు. వారిపై సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ అభిమానుల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా దురాలోచనలు చేస్తున్నారని వారు అన్నారు. సోషల్ మీడియాలో పెట్టిన అసభ్యకర మైన పోస్టులను వెంటనే తొలగించాలని కాంగ్రెస్ పార్టీ అభిమానుల మనోభావాలను వారిపై అట్టి పోస్టులను పెట్టినటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు అన్నారు.

## శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవానికి రావాలని ఆహ్వాన పత్రిక

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 02:**



శ్రీదేవి శరన్నవరాత్రి సందర్భం గా మెదక్ పట్టణములోని గాంధీనగర్ లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ రామ శివాజీ దేవి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం రోజున గాంధీనగర్ లో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ బట్టి జగపతి,పట్టణ కౌన్సిలర్లకు, నాయకులకు కలసి కరపత్రాని విడుదల చేశారు. నేటి నుండి అమ్మవారికి వివిధ రకాలుగా దర్శనం ఇవ్వ నున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశా రు.నేడు మొదటి రోజున బాల త్రిపుర సుందరి దేవిగా, తర్వాత అనంతరం ప్రతిరోజు కు అమ్మవారికి రకరకాల అభిషేకాలు రెండవ రోజు గాయత్రి దేవి,అన్నపూర్ణ దేవి, లలితా త్రిపుర సుందరి దేవి,మహా చండీ దేవి, మహాలక్ష్మి దేవి,సరస్వతి దేవి, దుర్గాదేవి మహిషాసుర దేవి,రాజరాజేశ్వరి దేవి దర్శనం ఇవ్వ నున్నట్లు చెప్పారు.ప్రతిరోజు అభిషేకాలు అలంకరణ, విశేషాలంకరణ మహారథి నిత్య హోమం విశేషపూజలు ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ నాగేందర్, శీల కృష్ణ, విజయ్ కుమార్,అద్వయ్య సార్,శ్రీనివాస్,బాజ మల్లేశం, శంకర్,మహమ్మద్ అలీ, మహమ్మద్ హుస్సేన్, శ్రీశైలం, శివకుమార్, గోపాల్, రవీందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు సన్మానించిన ప్రభుత్వ ఉపాధ్యాయులు





**జహీరాబాద్ నీలగిరి వార్త 02:**
మొగుడంపల్లి మండల పరిధిలోని ధనసిరి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఎం. మల్లయ్య స్వామి గాంధీ జయంతి ని పురస్కరించుకొని గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఘనంగా సన్మానించారు. అనంతరం మల్లయ్య స్వామి మాట్లాడుతూ రోజు కోడి కువ్వక ముందే ఉదయాన్నే గ్రామంలోని ప్రతి వాడ, ప్రతి గల్లిని శుభ్రం చేస్తూ వారి సొంత పనులను కూడా పక్కన నెట్టి వృత్తినే ధ్యేయంగా జలుబు, జ్వరం అని తేడా లేకుండా గ్రామ బాగు కోసం కష్టపడుతున్న పారిశుధ్య కార్మికులను సన్మానించడం నా పూర్వ జన్మ సుకృతం అని అన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బంది మల్లయ్య స్వామి దంపతులు వారికి సన్మానించడం పట్ల సంతోషం వ్యక్తం చేసి ఉపాధ్యాయ దంపతులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్, డి సి సి జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి, గ్రామ కార్యదర్శి నాగభూషణం, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే





**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 02:**
మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంతో పాటు, పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి మున్సిపల్ కౌన్సిలర్లు పార్టీ నాయకులతో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధముగా అహింస మార్గంలో పోరాడి భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం తీసుకొచ్చారని తెలిపారు.విద్య,ఆర్థిక,కుల సమానత్వంతోనే గ్రామస్వరా జ్యం సాధ్యమని అన్నారు. గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహావ్యక్తి అన్నారు. గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. గాంధీజీ కలలు కన్న నవసమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని కోరారు.హింసావాధాన్ని విడనాడి అహింసావాదంతో ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి,పట్టణ పార్టీ కార్యదర్శి కృష్ణగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి,జయరాజ్,ఆర్కే శ్రీనివాస్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్, నాయకులు లింగారెడ్డి, శంకర్, మోహన్,రాథోడ్,ఇస్మాయిల్, కిరణ్, రంజిత్ నాయక్, లడ్డు నాయక్,గాంధీనగర్ కాలనీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లాల్ బహదూర్ శాస్త్రి , గాంధీ జయంతి ఉత్సవాలు



**నీలగిరి వార్త జిన్నారం:**
మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, మోహన్ దాస్ కరంచంద్ గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులు అర్పించినారు. భారతదేశ మాజీ రెండవ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశానికి, ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టారన్నారు. దేశానికి ఇలాంటి ప్రధానులు వస్తే దేశ అభివృద్ధిని ఎవరు ఆపలేరన్నారు.

అనంతరం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి: నవీన్ కుమార్,మాజీ సర్పంచ్ సరిత - సురేందర్ గౌడ్, బి.ఆర్.ఎస్ అధ్యక్షులు: గణేష్,పటన్ చెరువు అసెంబ్లీ జేఏసీ కన్వీనర్:ఎస్.విజయ్ గౌడ్, ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ రాష్ట్ర నిర్మాణ కార్యదర్శి: కె.అంబదాస్, భగవాన్ సింగ్,రాజు గౌడ్, భాస్కర్ యాదవ్,కుమార్, జె.మల్లేష్, వెంబడి చంద్రశేఖర్,కారోబార్: నర్సింలు,రమణ సింగ్, చెరుకుల మల్లేశం, అరేందర్ గౌడ్,నరసింహా గౌడ్, సురేష్, మహేందర్ గౌడ్ దశరథ,వీరేశ్ గౌడ్,బల్లి నర్సింలు, జె.శ్రీనివాస్,కుమ్మరి మల్లేష్,చాకలి పెంటప్ప, కొర్పల్లి నర్సింగరావు, బాలేష్ మరియు యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కళాల్ రాజు గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సీతారాం యాదవ్,రాజేందర్ సింగ్,కుమార్, లింగం,రామకృష్ణ, బాలాజీ సింగ్, సుదర్శన్, దుర్గ సింగ్,దేవేందర్, లక్ష్మణ్, నర్సింలు, సంతోష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గద్దెనెక్కి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### పట్టణ బి.ఆర్.ఎస్ నాయకులు...

**జహీరాబాద్ నీలగిరి వార్త 02:**
జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డిపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత బి.ఆర్ .ఎస్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల ఇంటి స్థలాల రెగ్యులైజేషన్ కోసం ఏర్పాటుచేసిన ఎల్ఆర్ఎస్ పథకంపై అప్పటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా చేస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. సాధ్యం కానీ అనేక ఉచిత వాగ్దానాలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను మరిచి ప్రజలను దోచుకోవడం దాచుకోవడం మాత్రమే కాంగ్రెస్ పార్టీ చేస్తుంది. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క గతంలో అనేక సమావేశాలలో ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేస్తామని హామీ ఇచ్చారు అని అన్నారు. మీది నిజంగా ప్రజాపాలనీ అయితే ప్రజలకు మీరు ఇచ్చిన మాట ప్రకారం ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలి అని డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా చేసే వరకు బి ఆర్ ఎస్ పార్టీ ప్రజల పక్షాన ఉండి పోరాడుతుందని తెలియజేశారు. జహీరాబాద్ మున్సిపాలిటీ మరియు విలీన గ్రామాల పరిధిలో సుమారు పదివేల మంది పేద మధ్యతరగతి వారు ఈ పథకంలో నమోదు చేసుకున్నారని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు నామారవికిరణ్, మాజీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ యాకూబ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు శివప్ప, నాయకులు జాకీర్, టేక్మాల్ గణేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి ఉత్సవాలు



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 02:**



మెదక్ జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మెదక్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుంకరి కృష్ణ, ఎం.సామ్యానాయక్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, ఎల్.మల్లారెడ్డి,జిల్లా అసోసియేట్ తాళ్ల శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సంతోష్ కుమార్,నరేందర్ రెడ్డి, ధనంజయ్, జనార్ధన్ హరి బాబు, పంతులు రాజు, వెల్దుర్తి శ్రీనివాస్,యాదవ రెడ్డి, ఖదీర్ పాష, నందరం రఘు,బాబు, సిద్ధిరాములు మార్గం విక్రాంత్,రాఘవేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం దత్తగిరి ఆశ్రమాన్ని సందర్శించిన మంత్రి దామోదర్ రాజ నర్సింహా



**జహీరాబాద్ నీలగిరి వార్త 02:**
శ్రీశైలం శ్రీ భ్రమరాంబిక దేవస్థానంలో గల శ్రీ దత్తగిరి ఆశ్రమాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక కళ్యాణార్థమై ఆశ్రమంలో నిర్వహిస్తున్న శత చండి యాగాన్ని వారు ప్రారంభించారు. వారికి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, అనంతగిరి మాత పూలమాల శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు వైదిక పాఠశాల విద్యార్థులు పూర్ణకమందు ఘనంగా స్వాగతం పలికారు.

## వివేకానంద ఇన్స్టూట్ 10వ వార్షికోత్సవ వేడుకలు

### పాల్గొన్న తెలంగాణ లోకాయుక్త రిటైడ్ జడ్జి కే వి రాములు




**జహీరాబాద్ నీలగిరి వార్త 02:**
స్వశక్తి అవకాశాలను అందిపుచ్చుకొని మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని తెలంగాణ లోకాయుక్త జస్టిస్ పి వి రాములు అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో వికాస్ సంస్థ కోల్ ఇండియా సహకారంతో ఏర్పాటుచేసిన మహిళా స్వశక్తి శిక్షణ కేంద్రాన్ని లోకాయుక్త సివి రాములు ప్రారంభించారు. కార్మిక జాతీయ నేత, వికాస్ సంస్థ చైర్మన్ కొత్త కాపు లక్ష్మారెడ్డి గ్రామీణ మహిళల స్వయం ఉపాధి కోసం స్వశక్తి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని లోకయుక్త కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా వికాస్ సంస్థ రూపొందించిన సావనీర్ ను ఆవిష్కరించారు.



**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాలలో బుధవారం రోజున తెలుగింటి ఆడపడుచు బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో బతుకమ్మకు తంగడి పూలతో అలంకరించి అమ్మవారి కిపిండి వంటలు నైవేద్యాలు సమర్పించి రంగురంగుల పువ్వులతో అమ్మవారికికోలాటం లతో నృత్యం చేసుకుంటూ ఆడపడుచులు సంతోషనివ్యక్తం చేశారు ఈ కార్యక్రమాన్ని సహకరించిన గ్రామపంచాతీ అధికారులకు ప్రజాప్రతినిధులకు సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి ఉత్తమ్‌ను పరామర్శించిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధులు



**నీలగిరి వార్త, హుజూర్ నగర్**

ఇటీవల పిత్రు వియోగం చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డిని సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ ప్రాంతానికి చెందిన టీయూడబ్ల్యూజేయు (ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్)బృందం బుధవారం పరామర్శించిన అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి పురుషోత్తం రెడ్డి క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని,నైతిక విలువలను పాటిస్తూ సమాజానికి,కుటుంబానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు.తన తండ్రి నుండి తాను ఎన్నో మంచి లక్షణాలని అలవర్చుకున్నట్టు తెలిపారు. రాజకీయాల వలన కుటుంబ సభ్యులకు తగినంత సమయం కేటాయించలేక పోయానని,తన తండ్రి మృతి అత్యంత బాధ కలిగించింది అన్నారు.మంత్రి ఉత్తమ్ తో పాటు పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన వారిలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్,టియుడబ్ల్యూజె యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు,ప్రతినిధులు నూకల నరేందర్ రెడ్డి,బసవోజు శ్రీనివాస చారి, పిల్లలమర్రి శ్రీనివాసు,దేనము కొండ శేషంరాజు,షేక్ జానీ పాషా,షేక్ నాగుల్ మీరా తదితరులు ఉన్నారు.

## మంత్రి ఉత్తమ్‌ను పరామర్శించిన మునగాల మండల కాంగ్రెస్ నాయకులు మండవ చంద్రయ్య



**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:అక్టోబర్ 02**

మునగాల:ఇటీవల పిత్రువియోగం చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డిని సూర్యాపేట జిల్లా మునగాల మండలం కలకోవ ప్రాంతానికి చెందిన,మునగాల మండలకాంగ్రెస్ పార్టీనాయకులు మండవ చంద్రయ్య,బృందం బుధవారం హైదరాబాదులో మంత్రి నివాసంలో,పరామర్శించిన అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసిఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మాట్లాడుతూ, తన తండ్రి పురుషోత్తంరెడ్డి, క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని,నైతిక విలువలనుపాటిస్తూ సమాజానికి, కుటుంబానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు.తన తండ్రి నుండి తాను ఎన్నో మంచి లక్షణాలని అలవర్చుకున్నట్టు తెలిపారు. రాజకీయాల వలన కుటుంబ సభ్యులకు తగినంత సమయం కేటాయించలేక పోయానని,తన తండ్రి మృతి అత్యంత బాధ కలిగించిందిఅన్నారు.మంత్రి ఉత్తమ్ తో పాటు పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన వారిలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య, పనస వీరయ్య,మండవ లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మగాంధీ జయంతి వేడుకలు గ్రామసభ, పలు తీర్మానాలు





**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 02**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో,జాతిపిత మహాత్మాగాంధీజయంతి సందర్భం గా కలకోవ గ్రామపంచాయతీలో గ్రామసభ జరిగినకార్యక్రమంలో, గ్రామపంచాయతీకార్యదర్శి దొంగలు సైదులు,గాంధీజీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం జరిగిన గ్రామసభలో గ్రామంలో,ఉన్నపలుసమస్యలను ఆఫీసర్ల దృష్టికి తీసుకువెళ్లి. ప్రధానంగా గ్రామంలోని, పల్లె దావఖాన పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయని,తక్షణమే వాటిని పూర్తిచేయాలని,గ్రామ ప్రజలు సమస్యలు గ్రామసభలో మాట్లాడారు, గ్రామంలో ప్రత్యేకవైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయాలని,డాక్టర్ గ్రామంలో అందరికీ అందుబాటులో ఉండాలని కోరారు,ఉపాధిహామీ పథకం ద్వారా 2025-2026 గాను పనులను గుర్తించడం జరిగింది, పారిశుధ్యం పనులు,తాగునీటిసమస్య, వీధిలైట్లసమస్యలులేకుండా పరిష్కరించాలనికోరారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డి,మాజీసర్పంచ్ మండవ సత్యనారాయణ,సొసైటీ డైరెక్టర్ పత్తిపాక లక్ష్మీనారాయణ, మాజీఉపసర్పంచ్ బెల్లంకొండ చిన్న వెంకన్న, సుంకరి శ్రీనివాసరావు, సురభి మోహన్ రావు, ఏఎన్ఎం నాగమణి, అంగన్వాడీ టీచర్స్, ముదిగొండ లలిత, బుర్రి శైలజ, ఆశా వర్కర్లు కందుకూరి మరియమ్మ, దొంతగాని నాగమణి, మేట్ సురభి రమేష్, గ్రామప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**దేవరకొండ నీలగిరి వార్త**

ఎన్ ఎస్ యు ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యడవల్లి వెంకటస్వామి నాయకత్వంలో నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో ఎన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ అద్వర్యంలో జాతి పిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో శాంతియుతంగా అనేక ఉద్యమాల నిర్వహించి దేశ స్వాతంత్రం తేవడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన మహెూన్నత వ్యక్తి గాంధీ ని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పిఏ పల్లి మండల అధ్యక్షులు మునగాల శివ, భూతం అజయ్ , విజేయుడు, వాల్ సింగ్, ఎలుక జాలెందర్, సయ్యద్ మొయిన్, కుంభం మధు, రామవత్ వంశి, యెనిమల రమేష్, నాగార్జున, రాహుల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి యూత్ క్లబ్ మహాలయ అమావాస్య అన్నదానం

### ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్



**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**

వాసవి యూత్ క్లబ్ జోన్ చైర్మన్ యామా సంతోష్ ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య రోజున దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. మహాలయ అమావాస్య సందర్భంగా స్థానిక ఎం జి రోడ్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదానం కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వాసవి యూత్ క్లబ్ ద్వారా యామా సంతోష్, శ్రీరంగం రాము, వారి మిత్రబృందం ఆధ్వర్యంలో చేసే సేవా కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ వుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో వాసవి యూత్ క్లబ్ ద్వారా గత రెండు సంవత్సరాల నుండి ఏరియా ఆసుపత్రి నందు అల్పాహారం పంపిణీ, ప్రతి నెల అమావాస్య రోజున అన్నదానం చేస్తున్న యూత్ క్లబ్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అతిధులను ఘనంగా సన్మానించారు. అనంతరం వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్‌లు బైరు శైలేందర్, ఎలిమినేటి అభినయ్, వేములకొండ పద్మ, చింతమల్ల రమేష్, పోలగాని బాలు గౌడ్, గండూరి రమేష్, పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్, రుద్రంగి రవి, నాగుల వాసు, సాయినేత, వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి






**దేవరకొండ నీలగిరి వార్త**

మహాత్మా గాంధీ 155 వ జయంతి ఉత్సవాలను లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ బజార్ లోని గాంధీ విగ్రహానికి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ మాట్లాడుతూ అహింసే ఆయుధంగా చేసుకొని దేశ స్వతంత్రమే లక్ష్యంగా , రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, దేశ ప్రజలందరినీ ఒక్కతాటిపై తీసుకొచ్చి స్వాతంత్రం సాధించారు. ప్రపంచానికి మార్గదర్శకులు అయ్యారని, ఆయన మార్గాన్ని అనుసరించి, మహాత్ముడు కలలు గన్నా స్వరాజ్యాన్ని తీసుకురావాలని ఆయన కోరారు. ఇదే రోజు దేశ రెండవ ప్రధాని తొలి రైల్వే శాఖ మంత్రి భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి జన్మదిన కూడా కావడం విశేషమని మహనీయులు ఇద్దరికీ ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గాజుల రాజేష్ ఎం జె ఎఫ్, డాక్టర్ శ్యాంసన్ ఎం జె ఎఫ్, వనం శ్రీనివాస్, నీలా బుచ్చయ్య, చీదేళ్ళ వెంకటేశ్వర్లు, కుంచకూరి లక్ష్మణ్ ఎం జె ఎఫ్ , నీలా రవికుమార్, గోవిందు కొండయ్య, గుద్దేటి జంగయ్య తిప్పర్తి రుక్మారెడ్డి,సముద్రాల ఆనంద్, లకుమారపు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## 14న జల్సా- ఏ - సీరతున్ - నబి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఈద్గా కమిటీ మరియు మదర్సా మిస్బా ఉల్ ఉలుమ్ ఆధ్వర్యంలో 34వ ( జల్సా ఏ సీరతున్ నబి - 2024 ) కార్యక్రమం ఈ నెల 14న నగరంలోని స్థానిక అఖ్సా మస్జిద్‌లో నిర్వహిస్తున్నట్లు దేవరకొండ ముఫ్తి మహ్మద్ జావిద్ హుస్సేన్ మరియు ఈద్గా కమిటీ అధ్యక్షలు సయ్యద్ అజీమోద్దీన్..లు పేర్కొన్నారు.

బుధవారం స్థానిక మక్కా మస్జిద్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా జల్సా ఏ సీరతున్ నబి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ యేడాది 34వ జల్సా ఈ నెల 14వ తేదీన నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా 3 వేల మంది ముస్లిం సోదర, సోదరీమణులు ప్రజలు పాల్గొంటారని అన్నారు. హైదరాబాద్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుండి ముఖ్య అతిధులు మత పెద్దలు హాజరై మహ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర మరియు ప్రపంచ శాంతి అంశాలపై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ నెల 14న సోమవారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు ఈ కార్యక్రమం కోసాగుతుంది అన్నారు.. అదేవిధంగా జల్సా కు విచ్చేయు ప్రతి ఒక్కరికీ భోజన ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు.. కార్యక్రమంలో 40 మంది వాలంటీర్లు పని చేస్తారని.. మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.. జల్సా కు తోడ్పాటు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శి యండి ఇలియస్ పటేల్, గౌరవ అధ్యక్షులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు మహ్మద్ సాలర్ ఖదీర్.. మహ్మద్ షబ్బీర్, సభ్యులు.. ఖాజా మైనోద్దీన్, మహ్మద్ సలీం,



మహ్మద్ ఆఫ్రోజ్, జాఫర్ ఖాన్, సయ్యద్ జామిన్ అలీ, సయ్యద్ దస్తగిర్, యస్ కె బురాన్, యండి ముజీబ్, అజ్మత్, సయ్యద్ అజీజోద్దీన్, హమీద్, నజీర్, మహ్మద్ షఫీ, ఇస్మాయిల్, షాహ్బాజ్, ఖైసర్, ఇల్యాస్ బాబా, సయ్యద్ మంజూర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి విగ్రహానికి అధ్యక్షుడు , ఎన్బిటి లీగల్ అడ్వైజర్ ఉమామహేష్ సభ్యులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుడు ఎన్విటి మాట్లాడుతూ అహింసా అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన సమరయోధుడు అని,సత్యం శాంతి అహింసలే చరిత పై చెరగని ముద్రవేసిన జాతిపిత అని, దేశ స్వతంత్రం కోసం అహర్నిశలు కష్టపడిన గొప్ప వ్యక్తి మహాత్మాగాంధీని అన్నారు,1965 లో పాకిస్తాన్తో యుద్ధం చేస్తున్నప్పుడు భారత దేశ రైతులను మరియు సైనికులను చైతన్యవంతం చేయడానికి లాల్ బహుదూర్ శాస్త్రి నినాదం జై జవాన్ జై కిసాన్ అనే నినాదాన్ని ప్రజలు ఎప్పుడు గుర్తించుకుంటారని, భారతదేశానికి రెండు సంవత్సరాలు ప్రధానమంత్రిగా పని చేశారు అని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ళ శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కోశాధికారి భాస్కర్, భాస్కర్ రెడ్డి, తాళ్ళ సురేష్, జయ రాములు, రాజకుమార్ రెడ్డి, వంగూరి వెంకటేశ్వర్లు, దేవరకొండ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు కానుగుల ఆంజనేయులు, సలీం, కృష్ణవేణీ టాలెంట్ స్కూల్ సిబ్బంది నవీన్ గౌడ్, మహేందర్, అశోక్, జహంగీర్ పిఈ టిరజిత, కిషన్, ఉమేష్, సాజిత్, శ్రీరాములు, పిఈటి రాంచరణ్, డాన్స్ మాస్టర్ జగన్, షాబుద్దీన్, నరేష్, బాలరాజు, అంజి, రాము, రాజ్ కుమార్, ప్రవీణ్, చక్రపాణి, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన గిరిజన ఉపాధ్యాయు లను సన్మానించుకోవడం గిరిజన జాతికి గర్వకారణమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు బుధవారం హైదరాబాద్ లో ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదోన్నతులు మరియు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన గిరిజన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మా ట్లాడుతూ గిరిజనులు ప్రతి ప్రభుత్వ శాఖలో అత్యుత్తమ సేవలు అందిస్తూ ప్రభుత్వానికి బాసటగా నిలుస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని వారందరినీ అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బిక్కు, మాజి సర్పంచ్ పాప నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్,బాబు రామ్,గిరిజన ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లిలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**దేవరకొండ నీలగిరి వార్త**

మైనంపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్.పంచాయతీ కార్యదర్శి మాసారం అంబెడ్కర్. మాజీ ఉప సర్పంచ్ వెంకట్. ఏఎన్ఎం విద్యావతి. అంగన్వాడీ టీచర్ కమలమ్మ. ఆశా కార్యకర్త ధనమ్మ.ఫీల్డ్ అసిస్టెంట్ అమరెందర్. గ్రామస్థులు ఉన్నారు.

## వాసవి క్లబ్ వాసవి వనితా క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



**దేవరకొండ నీలగిరి వార్త**

వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో గాంధీ బజార్ లోని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మరియు మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ పాల్గొని గాంధీ విగ్రహానికిపూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోవాసవి క్లబ్ అధ్యక్షులు నీలా బిక్షమయ్య కార్యదర్శి ఆతుకురి ఆంజనేయులు కోశాధికారి కండె సత్యం జోన్ చైర్మన్ ఆల్లంపల్లి నరసింహ ఐపీసీ గోవిందు కొండయ్య వాసవి క్లబ్ ప్రోగ్రాం చైర్మన్ లకుమారపు మల్లయ్య ప్రోగ్రాం ఇంచార్జ్ అర్థం రమేష్ జిల్లా మాజీ ఆర్యవైశ్య అధ్యక్షులు పానుగంటి మల్లయ్య ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చిదేళ్ల వెంకటేశ్వర్లు వాసవి కళ్యాణ మండపం కార్యదర్శి గుద్దేటి జంగయ్య వాసవి క్లబ్ సభ్యులు వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమైక్యత, సమగ్రత కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది

### పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్



**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**

దేశ సమగ్రత, సమైక్యతల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఎంజి రోడ్ లోని గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని గాంధిజి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి దేశ ప్రజలను మతం పేరుతో విభజించి పరిపాలన చేస్తుందని, బిజెపి విధానాలు దేశానికి ప్రమాదకరమని అన్నారు. అనంతరం గాంధి పార్క్ లోని గాంధి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ, సీనియర్ నాయకులు పోతు భాస్కర్ , కౌన్సిలర్‌లు బైరు శైలేందర్, ఎలిమినేటి అభినయ్, వేములకొండ పద్మ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి


### సిపిఎం జిల్లా నాయకులు బండ శ్రీశైలం



**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి అక్టోబర్ 2:**

నూతన మండలంగా ఏర్పడిన గట్టుపల్ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం. గట్టుపల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సిపిఎం పార్టీ సమావేశానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ గట్టుప్పల్ మండల కేంద్రంలోఎంపీడీవోఆఫీస్,విద్య,విద్యుత్,ఆరోగ్యశాఖ,వ్యవసాయ కార్యాలయాలు లేక, సమస్యలతో దూరప్రాంతాలకు వెళ్లలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల15న, గట్టుప్పలలో సిపిఎం మండల మహాసభ జరుగుతుందని ఈ మహాసభకు అందరూ హాజరుకావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా నాయ కులు చాపల మారయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ గట్టుపల్ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, చండూరు మండల పార్టీ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్,బొట్టు శివకుమార్,కర్నాటి సుధాకర్, అచ్చినశ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం,ఖమ్మం రాములు,కక్కునూరి నాగేష్,టేకుమెట్ల కృష్ణ,బండ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలు



నీలగిరి వార్త

మహాత్మా గాంధీ జన్మదిన పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్ గారి ఆదేశానుసారం మరియు ప్రధాన కార్యదర్శి ముత్యపు సుదర్శన్ గారి ఆదేశానుసారం ఎల్లారెడ్డి గాంధీ చౌక్ లో ఉన్న మహాత్మా గాంధీ గారి విగ్రహానికి ఘనంగా పూలమాలవేసి జన్మదిన శుభాకాంక్షలు వారి సేవలను గుర్తు చేసుకున్న వైశ్య యువ నాయకులు, ఈ కార్యక్రమంలో సిద్ధి చక్రధర్ గుప్తా నంగాశ్రీనివాస్ గుప్తా గాంధీకి పూలమాలవేసి కార్యక్రమం స్టార్ట్ చేయడం జరిగింది. ఆ తర్వాత చెన్న సతీష్ గుప్తా మహాత్మా గాంధీకి కొబ్బరికాయ కొట్టి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అడిషనల్ కోశాధికారి నంగనూరి శ్రీనివాస్ గుప్తా, సిద్ధి చక్రధర్ గుప్తా, చేన్న సతీష్ గుప్తా, ఆదిమూలం సతీష్ గుప్తా, ముప్పిడి హరి నారాయణ గుప్తా, గోగుల రాముగుప్త, కాపర్తి శ్రీధర్ గుప్తా, ఆర్యవైశ్య మహాసభ జిల్లా పిఆర్ఓ కొండ శైలేందర్ గుప్తా, చిన్న శ్రీకర్ గుప్తా,కోల శివరాజ్ గుప్తా, రాచకొండ హరిబాబు గుప్తా, జేక్సాని రాజేష్ గుప్తా తదితరులు పాల్గొనడం జరిగింది.

## వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ పట్టంలో విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టిపెట్టి క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేయాలని పట్టణ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు స్థానికంగా ఉండే శాంతి భద్రతల సమస్యలు రౌడీ షీటర్లు మరియు హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్షించి వాటికి గల కారణాలు అడిగి తెలుసుకొని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు బ్లూ కోల్ట్ పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు ఎస్పీ వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి సిఐ వీరప్రసాద్ ఎస్ఐ అంజయ్య ఉన్నారు.

## రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోలో పోటీల్లో సత్తా చాటిన నాగయ్యపల్లి యువకుడు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నాగాయ్యపల్లి గ్రామానికి చెందిన బండి అభినయ్ రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోలో లో ప్రతిభ కనబరిచాడు గంగాధర మండలం కురిక్యాలలోని ఎస్సార్ కాలేజీలో జరిగిన సైక్లింగ్ పోలో ఆటలో రాష్ట్రస్థాయిలో సీనియర్స్ బాయ్స్ తో మూడో స్థానంలో గెలుపొందారు ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన బండి అభినయ్ ను గ్రామస్తులతో పాటు పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## గాంధీ ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి :

వేములవాడ పట్టణలోని మున్సిపల్ ఆవరణలో మరియు గాంధీ నగర్ లో గాంధీ జయంతి శాస్త్రి నగర్ లో లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకల్లో పాల్గొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.అనంతరం మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవిరాజు తో కలిసి స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్మికులకు ప్రశంస పత్రాలు అందజేశారు . ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు ప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కార్యాలయంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

అహింసతోనే అఖండ భారతావనికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్ముడు గాంధీజీ అని జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ , ఐపీఎస్ పేర్కొన్నారు.మహాత్మాగాంధీ జయంతి వేడుకలు కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గాంధీజీ సూచించిన శాంతి, అహింస, సత్యం మార్గంలో ముందుకు సాగాలని గాంధీ సన్మార్గంలో ప్రయాణిస్తూ నమ్మిన సిద్ధాంతాలను విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్ల ఆయన కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం అయ్యాయని అన్నారు. స్వాతంత్రం కోసం గాంధీజి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు.. యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు. దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా మనమందరం సేవలు అందించాలని ఆయన ఆశయాల సాధనకు మనందరం కృషి చేయాలని అన్నారు. గాంధీజీ గారి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే. నరసింహారెడ్డి, డి సి ఆర్ బి డిఎస్పి మదన్లాల్, ఏఆర్ డిఎస్పి యాకూబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జార్జ్, ఏఆర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నవీన్ కుమార్, సంతోష్ కుమార్, కృష్ణ, ఆర్ఎస్ఐలు, ఎస్సైలు డిపిఓ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



తెలంగాణలో ప్రముఖ దేవస్థానమైన వేములవాడ రాజన్న సన్నిధిలో ఘనంగా ఆడపడుచులు రంగురంగుల పూలతో పూలనే పూజించే బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకున్నరు ఆడపడుచులు రంగురంగుల పూలను చేర్చి పూజించి నిమజ్జనం చేస్తారు తెలంగాణలోని ప్రత్యేక ఆకర్షణకి బతుకమ్మ పండుగ నిర్వహించుకుంటారు. పట్టణంలోని సాయినగర్ లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నివాసం వద్ద ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని స్థానిక మహిళలతో కలసి బతుకమ్మ ఆడిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు సతీమణి ఆది వనజ పట్టణ ప్రజలు పాల్గొన్నారు. వేములవాడ మూలవాగులోని బతుకమ్మ నిమజ్జనం వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా మొదటిరోజు ఎంగిలిపూల పండుగను ఘనంగా నిర్వహించారు మహిళ ఆడపడుచులు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో ఆడి పాడి నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ పట్టణ సిఐ వీరప్రసాద్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు మున్సిపల్ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా నివాళులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం రోజున స్థానిక గంజ్ రోడ్ లోని గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , శాసన సభ్యులు వెంకటరమణ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ పాల్గొన్నారు. జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, మున్సిపల్ కమీషనర్ సుజాత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కిరాణా జనరల్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి





దేవరకొండ నీలగిరి వార్త

శాంతి అహింస మార్గంలో మహాత్మా గాంధీ చూపిన మార్గం స్వాతంత్ర పోరాటం విదేశీయులను పారదోలడానికి ఎంతో దోహద పడిందని దేవరకొండ కిరాణా జనరల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు నీల బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి కుంచకూరి లక్ష్మణ్ ,కోశాధికారి నెలంటి రమేష్లు అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని దేవరకొండ పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగిన వ్యక్తి మహాత్మా గాంధీ అని స్వాతంత్ర పోరాటంలో శాంతి మార్గాన్ని ఎంచుకొని ఉప్పు సత్యాగ్రహం విదేశీ వస్తువుల బహిష్కరణ లాంటి అనేక ఉద్యమాలు నిర్వహించి భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించడానికి ఆయన నడిపిన పోరాటం చిరస్మనీయమని తెలిపారు. గాంధీజీ కలలుగన్న రాజ్యాన్ని నిర్మించడం కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయ సాధన కోసం పనిచేయాలని వారు తెలిపారు. గాంధీ చేసిన పోరాటం ప్రపంచ దేశాలు సైతం కీర్తిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ కిరాణా జనరల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ నీల బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి కుంచకూరు లయన్ లక్ష్మణ్, కోశాధికారి నెలంటి రమేష్, తిరందాసు జగదీశ్వర్, నెలంటి కిరణ్ ,కర్నాటి యాదయ్య ,గూడెల్లి రమేష్, బండారు జగదీశ్వర్, ఎలుగూరి గోవర్ధన్, రమణయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం



### గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 2:

ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం చండూరు పట్టణంలోని స్థానిక గాంధీజీ స్కూల్ వద్ద నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరి నుండి ప్రారంభించిన నిత్యవసర సరుకుల పంపిణీ రెండు సంవత్సరాల వరకు కొనసాగుతుందని తెలిపారు. జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ చేయడంతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా బ్రతుకుతామని ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కోడి అరుణ అన్నారు.తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నామని, పేద విద్యార్థులకు స్కూల్ ఫీజులలో రాయితీని కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యం సరిగాలేని నిరుపేదలకు మెడిసిన్ కొనుగోలు కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నామని చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ లు చెప్పారు. గాంధీజీ జయంతి సందర్భంగా ముందుగా స్కూల్ ఆవరణలో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, గణేష్, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసా మార్గంలో పోరాడి కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అందించిన జాతిపిత మహాత్మాగాంధీ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళుర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, ఏ.ఈ శంకర్, టిపిఓ గిరిధర్,ఎస్సై పర్వేజ్, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యథేచ్ఛగా మటన్ చికెన్ మాంసం విక్రయాలు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

గాంధీ జయంతి అని పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ మటన్ చికెన్ షాపులు బంద్ చేయమని ఆదేశాలు ఇచ్చినా గాని విచ్చలవిడిగా నడిపిస్తున్న మటన్ చికెన్ షాపులు.

## బిబిపేట మండలంలో బతుకమ్మ ఆటపాటలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా బివిపేట మండలంలో మాజీ ఎంపీటీసీ కొరివి నీరజ అమావాస్య సందర్భంగా బుధవారం రోజున ఇంటిదగ్గర బతుకమ్మ ఉయ్యాలో అంటూ అందరితో ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా బీబీపేట బతుకమ్మ పండగ సంతోషంగా ఉండాలని ఆమె కోరడం అందరితో ఆడుతూ పాడుతూ ఈరోజు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ కొరివి నీరజ. కాలనీ వాసులతో బిబిపేట లో ఎంగిలి బతుకమ్మ పండగ సందర్భంగా ఆడపడుచులతో ఆడడం జరిగింది.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిన పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణ పరిధిలోని మద్యం సేవించి వాహనాలు నడపరాదని వేములవాడ ట్రాఫిక్ ఎస్సై సముద్రాల రాజు అన్నారు. మున్సిపల్ పరిధిలోని గవర్నమెంట్ కాలేజీ దగ్గర పోలీసు సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. రోడ్డుపై వచ్చిపోయే వాహనాల డ్రైవర్లకు బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీలు నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని అలా చేస్తే బాధ్యులపై కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాలపై ఉన్న చాలన్లను చెల్లించి ప్రభుత్వం కల్పించిన రాయితీని పొందాలని ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు సూచించారు. తనికిల్లో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ కాలనీలో ఘనంగా నిర్వహించిన గాంధీ జయంతి వేడుక

### నివాళులు అర్పించిన ఎల్. వెంకటేష్ ముదిరాజ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల శ్రీకృష్ణ కాలనీలో ఏర్పాటుచేసిన గాంధీ జయంతి కార్యక్రమంలో కాలనీవాసులతో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్. వెంకటేష్ ముదిరాజ్ . అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశ ప్రజల కోసం ఎనలేని సేవలు అందించారు దేశ ప్రజలకు స్వతంత్రం వచ్చే వరకు బ్రిటిష్ వారిపై తిరుగు లేని పోరాటం చేశారు. దేశ ప్రజలకు స్వాతంత్రం అందించిన గొప్ప మహానీయుడు అంటూ తెలిపారు అహింస మార్గంలో నడవాలని సూచించిన వ్యక్తి గాంధీ మనమందరం మహాత్మా గాంధీ మార్గంలో నడవాలని కొనియాడారు . ఈ కార్యక్రమంలో టీ.మహాదేవ్, వి.రాజు, జి.శివ, టీ.ఆంజనేయులు, యస్.తాయప్ప, వెంకటేష్, పంతులు రాజు, శ్రీకాంత్, కృష్ణ, పవన్, బబ్లు, కాలనీవాసులు యువత పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఉచిత వైద్య పరీక్షలు మందుల పంపిణీ



శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో

శేరిలింగంపల్లి. అక్టోబర్ 2 మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా క్రిస్టినా చారిటబుల్ ట్రస్టు శ్రీ రామ్ నగర్ "బి, బ్లాకు లో నీ ప్రార్థన మందిరంలో రోగ పీడితులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి వారికి మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత పదమూడు సంవత్సరాలు జాతిపిత మహాత్మాగాంధీ. జయంతి సందర్భంగా ప్రతీ సంవత్సరం ఉచిత వైద్య పరీక్షలు మందుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతూ వస్తున్నామని నిర్వా హకులు తెలిపారు. అహింసా, శాంతియుత సత్యాగ్రహ దీక్షతో దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన ఆయన స్ఫూర్తి దాయకం అని కొనియాడారు. పరమత సహనం, లౌకిక వాదం ను ఆయన అనుసరించిన విధానం మానవాళికి అనుసరణీయం అని అన్నారు. ఈకార్యక్రమంలో క్రిస్టినా చారిటబుల్ ట్రస్టు డైరెక్టర్ వి. నాగేశ్వర్ రావు, చైర్మన్ దయామణి, డాక్టర్ అప్పారావు, జె. ఎన్. ఎం నర్స్ ఎస్. మ్యాగీ, ఎగ్జిక్యూటివ్ బాడి మెంబెర్స్ పి. డి ప్రసాద్, రాజేష్‌లు పాల్గొన్నారు.

## ఆడపడుచులందరికి బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

### బతుకమ్మ.... బతుకునిచ్చే పండుగ

### ఆడపడుచుల అపురూప పండుగ

### ప్రపంచంలో దేవున్ని పూలతో పూజచేస్తె



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ఆ పువ్వులనే దేవతగా పూజించే అతి గొప్ప పర్వ దినం బతుకమ్మ అని ఆరెకపూడి గాంధీ అన్నారు .ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ తెలంగాణఆచార ,సంస్కృతి,సంప్రదాయాలకు,ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పర్వదినం అని ,అతి పవిత్రమైన పండుగ బతుకమ్మ అని, ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆడపడు చులందరికి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆడపడుచులందరికి బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని చైర్మన్ గాంధీ తెలియచేసారు.

## యువత గాంధీ మార్గం మరువద్దు

### ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు

### ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్.



నీలగిరి వార్త, హుజూర్ నగర్

మహాత్మా గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం సాకారం అయ్యేలా యువత గాంధీజీ మార్గంలో పయనించాలని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యరగాని నాగన్న గౌడ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో రైస్ మిల్ డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీజీ 155వ,జయంతి వేడుకలలో నాగన్న గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యరగాని నాగన్న గౌడ్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగన్న గౌడ్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ అనుసరించిన తీరును కొనియాడారు. భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా గాంధీజీ నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య గౌడ్,జిల్లా సహాయ కార్యదర్శి చింత కాయల రాము,రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు సలిగంటి జానయ్య,కాకిలేటి సుబ్బారావు, ఆకం కోటేశ్వరరావు,గడ్డం నాగరాజు,సోమగాని బాలకృష్ణ, చల్లా శ్రీను, పగిడి లింగయ్య, సీతారాములు,లక్ష్మీ నారాయణ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మునికి ఘన నివాళులర్పించిన బేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



శేర్లింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ మహాత్ముని చిత్రానికి పూలమాలలు వేసి ఘన నివాళులు తెలియజేశారు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ మన దేశాన్ని సత్యం అహింస శాంతి అను పదునైన పదాలనే ఆయుధాలతో పరాయి పాలన నుండి తరిమి కొట్టి మనకు స్వాతంత్రాన్ని తీసుకొచ్చాడు అని అన్నారు. ఆయన దేశానికి చేసిన ఎనలేని సేవకు మనం ముద్దుగా జాతిపిత అని పిలుచుకుంటున్నాం అని అన్నారు. మోహన్ దాస్ కరంచంద్ గాంధీ, 2 అక్టోబర్ 1869 – 30 జనవరి 1948) ఒక భారతీయ న్యాయవాది, వలసవాద వ్యతిరేక జాతీయవాది రాజకీయ నైతికవేత్త , అతను బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యం కోసం విజయవంతమైన ప్రచారానికి నాయకత్వం వహించడానికి అహింసాత్మక ప్రతిఘటనను ఉపయోగించాడు అని అన్నారు. అతను ఈప్రపంచవ్యాప్తంగా పౌర హక్కులు స్వేచ్ఛ కోసం ఉద్యమాలను ప్రేరేపించాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, ఉపాధ్యక్షులు రాయుడు, రవి నాయక్, వెంకటేష్ ముదిరాజ్, చిట్టెమ్మ లాల్ రెడ్డి, పుష్ప రెడ్డి, జయ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, రాజు, సంపత్, వేణు, శంకర్ మార్వాడి, అశోక్, కాలనీ అసోసియేషన్ పెద్దలు మహిళా సంఘం నాయకులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బాపూజీ జయంతి సందర్భంగా నివాళులర్పించారు.

## మారుతున్న వాతావరణ పరిస్థితులు దృష్ట్యా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి

### కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆదేశాలు మేరకు, కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ ఏ బ్లాకులో 3వ నంబర్ వీధిలో గల పెద్ద ఓపెన్ నాలాను క్లియర్ చెయ్యటం జరుగుతున్నది. పెద్ద నాలాలో పేరుకుపోయిన మట్టి, రాళ్ళను, చెత్తను జీహెచ్ఎంసీ అధికారులు సహకారంతో జేసీబీతో తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ, స్థానిక నాయకులు, ప్రజలు విజ్ఞప్తి మేరకు ప్రేమ్ నగర్ ఏ బ్లాకులో గల పెద్ద ఓపెన్ నాలాను క్లియర్ చేయించటం జరుగుతున్నదని తెలియజేశారు. ఈ మధ్య కాలంలో అనుకోకుండా అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలకు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి జేసీబీ సహాయంతో క్లియర్ చేయించటం జరుగుతున్నదని అని తెలిపారు. పై బస్తీలు, కాలనీలల నుండి వచ్చే మురుగు నీరు ప్రేమ్ నగర్ ఏ బ్లాకులోని పెద్ద నాలాలోనికి చేరుతుందని కాబట్టి ఎప్పటికప్పుడు ఈ పెద్ద నాలా యొక్క స్థితిని సమీక్షిస్తూ క్లియర్ చేయించటం జరుగుతున్నదని కార్పొరేటర్ హమీద్ పటేల్ తెలియజేశారు.

## అంతర్జాతీయ అహింసా దినోత్సవము

### ( జాతిపిత మహాత్మాగాంధీ జయంతి- లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి )



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మాదాపూర్‌లోని స్వాతి హైస్కూల్ ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పుష్పాభిషేకం చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ " భారతదేశానికి స్వాతంత్ర్యం సముపార్జించిన నాయకులలో మన జాతిపిత మహాత్మాగాంధీ అగ్రగణ్యుడు" అని అన్నారు. " రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య దాస్య శృంఖలాల నుండి సత్యము, అహింసలను సిద్ధాంతాలుగా చేసుకొని సహాయ నిరాకరణ, సత్యాగ్రహం అనే ఆయుధాలతో బ్రిటిష్ వారిపై పోరాడి మనకు స్వాతంత్ర్యము సంపాదించారు. మురికివాడలను శుభ్రం చేయడంతో పాటు సహపంక్తి భోజనాలు, దళితులను దేవాలయ ప్రవేశాలను చేయించి అన్ని మతాలు కులాలు ఒకటేనని చాటి చెప్పిన మానవతావాది. 20వ శతాబ్దంలోని రాజకీయ నాయకులలో అత్యధికంగా మానవాళిని ప్రభావితం చేసిన రాజకీయ నాయకునిగా అతనిని కేబుల్ న్యూస్ నెట్వర్క్ జరిపిన సర్వే ద్వారా ప్రజలు గుర్తించారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా హిం సోన్మాదం పేట్రేగి పోతున్నాయి. వీటితో ప్రాణనష్టం, ఆర్థిక నష్టముతో పాటు అభివృద్ధికి ప్రతిబంధకం ఏర్పడుతుంది. హింసావాద చర్యల పరిష్కారం దిశగా ఐక్యరాజ్యసమితి వారు మహాత్మాగాంధీ ప్రపంచానికి అందించిన అహింసావాదాన్ని పాటించడమే ఏకైక పరిష్కారం భావించి 2007 సంవత్సరము నుండి ఆయన జన్మదినాన్ని ' అంతర్జాతీయ అహింసా దినోత్సవముగా ప్రకటించి అమలుచేయు చున్నారు. ప్రతి ఒక్కరూ మన మతాన్ని మనం ప్రేమించుకుంటూ ఎదుటి మతాన్ని గౌరవిస్తూ గాంధీ సిద్ధాంతాలను చిత్తశుద్ధితో పాటిస్తూ అభివృద్ధికి బాటలు వేద్దాం" అని కోరారు. లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి. ఫణికుమార్, జి హెచ్ ఎం సి పారిశుధ్య కార్మికుల కు నూతన వస్త్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస పరిషత్ ఆర్యభట్ట శాఖ సభ్యులు శ్రీయుతులు బాల్ద అశోక్ , సురేందర్ రెడ్డి, యోగానందం శ్రీనివాస్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వర రావు, వాణి సాంబశివరావు, అమ్మయ్య చౌదరి, నందూరి వేంకటేశ్వర రాజు,అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## 90 రోజుల ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



నేటి అక్టోబర్ 2 నుంచి డిసెంబర్ 31 వరకు సీవరేజ్ పైపు లైన్ల వ్యర్థాల తొలగింపు మరియు ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టడమే లక్ష్యంగా జలమండలి నిర్వహించనున్న 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌ను ఉదయం శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గుడాలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లాంచనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ స్పెషల్ డ్రైవ్ ను నేటి నుంచి డిసెంబర్ 31 వరకు నిర్వహించనున్నారని తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భూగర్భ డ్రైనేజీ పైపులైన్ల స్థితి, సామర్థ్యం పరిశీలిన, అవసరమైతే వాటి సామర్థ్యం పెంచడం, కాలం చెల్లిన పైపు లైన్ల మార్పు, నిత్యం పొంగే మ్యాన్ హోళ్లను గుర్తించి, ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం లాంటివి చేస్తారని చెప్పారు. ఎయిర్ టెక్ మిషన్లతో ప్రత్యేక సీవరేజ్ బృందాలు రోజూ రంగంలోకి దిగి క్షేత్ర స్థాయిలో పనిచేస్తాయని వెల్లడించారు. మొదటి మూడు నెలల్లో సీవరేజీ ఓవర్ ఫ్లో ను 30 శాతానికి తగ్గించేందుకు కార్యాచరణ అమలుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. సేవరేజ్ ఓవర్ ఫ్లో, ఇంకుడు గుంతల నిర్మాణంపై స్పెషల్ ఫోకస్ పెడతామని స్పష్టం చేశారు. వర్షం నీరు వృథాగా పోతున్నాయి వాటిని భూగర్భ జలాలుగా మార్చు కోవాలని ఉద్దేశ్యానికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. వర్షం నీరు బయటికి పోకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని, అపార్ట్మెంట్స్,కాలనీలు అందరూ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జలమండలి మేనేజర్ నరేందర్ రెడ్డి,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్, సీనియర్ నాయకులు మీన్ లాల్ సింగ్, కైలాష్ సింగ్, ప్రకాశ్ ,బాబ్లు సింగ్,శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లోకేందర్ రెడ్డి,చంద్ర శేఖర్, లడ్డు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

### పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

### గ్రామ పంచాయతీలో విద్యుత్ వైరింగ్ చేయాలి

### హరిదాసు పల్లి పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ రాఘవేందర్





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని హరిదాసు పల్లి గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించామని పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, హరిదాస్ పల్లి పీఏసీఎస్ డైరెక్టర్ జి రాఘవేందర్ అన్నారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని హరిదాస్ పల్లి గ్రామంలో గ్రామ సభను నిర్వహించామని పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ డైరెక్టర్ జి రాఘవేందర్ మాట్లాడుతూ గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రామంలో 72 మొక్కలను నాటామని తెలియజేశారు, గ్రామస్తులందరూ కూర్చొని గ్రామ సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. గ్రామపంచాయతీలో విద్యుత్ వైరింగ్ లేక చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, వెంటనే విద్యుత్ వైరింగ్ చేయాలని అన్నారు. గ్రామంలోని నీరు వెళ్లడానికి మోరీలను నిర్మించాలని ఆయన తెలియజేశారు. ఊరును కాసే ఊరడమ్మకు కట్ట నిర్మించి ఆ కట్టపై ఊరడమ్మను ప్రతిష్టించాలని ఆయన తెలియజేశారు. గ్రామం అన్ని విధాలుగా బాగుపడాలంటే గ్రామస్తులందరి ఐక్యత చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ బి. రాఘవేందర్, గ్రామ పెద్దలు గోవర్ధన్ రెడ్డి, నర్సింలు, పెద్ద ఎంకప్ప,భీమయ్య,కాశయ్య,శ్రీశైలం, చంద్రయ్య, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల గండ్ల హుడాలో ఘనంగా బతుకమ్మ పండగ



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

నలగండ్ల హుడా రెసిడెన్షియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఎంగిలి బతుకమ్మతో ప్రారంభం అయ్యే ఉత్సవాలు సద్దుల బతుకమ్మ తో ముగిస్తాయని కాలని మహిళా సంఘం ప్రకటించింది. మిని ఇండియా ను తలపించే నలగండ్ల లో దేశం లోని అన్ని ప్రాంతాల మహిళలు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్ముని ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని,గాంధీజీ చూపిన అహింసామార్గంలో అంతా నడవాలని అన్నారు. అహింసే ఆయుధంగా గాంధీజీ తెల్లదొరలను దేశం నుంచి వెళ్లగొట్టారని, గాంధీజీ కన్న కలలను సాకారం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినోద్ రావు, విజయ్ భాస్కర్ రెడ్డి,ఆంజనేయులు,శ్రీనివాస్ గౌడ్, భీరప్ప, శేఖర్, వెంకటేష్, సాయి యాదవ్, రాంబాబు, నాగేశ్వరరావు, విష్ణు, బాలకృష్ణ, వీరభద్ర రావు, రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,బ్రహ్మ రెడ్డి,లక్ష్మి నారాయణ, భరత్, రఘు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు..

## నల్ల గండ్ల హుడాలో ఘనంగా బతుకమ్మ పండగ



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

నలగండ్ల హుడా రెసిడెన్షియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఎంగిలి బతుకమ్మతో ప్రారంభం అయ్యే ఉత్సవాలు సద్దుల బతుకమ్మ తో ముగిస్తాయని కాలని మహిళా సంఘం ప్రకటించింది. మిని ఇండియా ను తలపించే నలగండ్ల లో దేశం లోని అన్ని ప్రాంతాల మహిళలు పాల్గొన్నారు.

## సంప్రదాయ పద్దతిలో మహాలయ అమావాస్య అన్నదానం



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

స్నేహితులంతా ఒక్కటై మహాలయ అమావాస్య రోజున అన్నదానం చేయడం అభినందనీయమని పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేనారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ లు అన్నారు. మహాలయ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని బ్లూ సి కేఫ్ సమీపంలో గుండా వెంకన్న మిత్ర బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజసేవలో పాలుపంచుకోవాలని తమకు చేతనైనంతలో పేదలకు సహాయం చేయాలని కోరారు. సంప్రదాయం పాటిస్తూ ప్రతి సంవత్సరం పితృదేవతలను స్మరించి వారి ఆత్మశాంతి కోసం పూజలు నిర్వహిస్తూ అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. స్థానిక అర్చకులు ఉదయ్ శర్మ మహాలయ అమావాస్య విశిష్టతను తెలియజేస్తూ, చనిపోయిన పెద్దలను స్మరించి పూజలు నిర్వహించారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బండారు రాజా, సంతోషిమాత దేవాలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త , బ్రాహ్మణపల్లి మురళీధర్, సుమన్ యువసేన అధ్యక్షులు గుండా వెంకన్న, వారి మిత్ర బృందం గోపారపు రాజు, బొల్లం సురేష్, మొరిశెట్టి రాము, యాటా సతీష్, బికె రాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆజాద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్లు బైరు శైలేందర్ ఎలిమినేటి అభినయ్, వేములకొండ పద్మ, చింతమల్ల రమేష్, పోలగానిబాలు గౌడ్, గండూరి రమేష్, ఉన్నారు.



## ఆర్థిక సహాయం అందజేసిన భూతరాజు దశరథ



చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 2:
చండూరు మున్సిపల్ కేంద్రంలోని 8వ, వార్డు నేతాజీ నగర్ కు చెందిన బొమ్మకంటీ యాదగిరి ముదిరాజ్ ఇటీవల అకారంగ మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు భూతరాజు దశరథ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు, కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయంగా వీరికి పదివేల రూపాయల నగదును బుధవారం అందజేశారు. కార్యక్రమంలో భాగంగా గంట పెద్ద యాదగిరి గండూరి నగేష్ బొమ్మ కంటి మల్లేష్ సంగెపు శ్రీను నక్క పోతు రాజ సంగెపు పాండు బొమ్మకంటి సత్యనారాయణ గండూరి సైదులు కారింగు గణేష్ పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బతుకమ్మ సంబరాలు





దేవరకొండ నీలగిరి వార్త
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఆవరణంలో ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు వాసవి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలు చేశారు .ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు లకుమారపు మల్లయ్య ఉప్పల శ్రీనివాసులు నీలా అశోక్ సముద్రాల చంద్రశేఖర్ కర్నాటి కృష్ణయ్య కర్నాటి పురుషోతమ్ షీలా ధర్మయ్య గోవిందు కొండయ్య తీగల శ్రీదేవి ఆలంపల్లి పద్మ బెజవాడ దివ్య ఆలంపల్లి పార్వతమ్మ బెజవాడ మల్లేశ్వరి నీలా స్వప్న శిలా ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:
వాసవి కపుల్స్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో మహాలయ అమావాస్య సందర్భంగా కీర్తిశేషులు బుద్దా మంగయ్య జ్ఞాపకార్థం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం స్థానిక కూరగాయల మార్కెట్ నందు 300 మందికి శివ సాయి మార్కెటింగ్ యజమాని బుద్దా శ్రావణ్ కుమార్ గుప్త, మరియు బుద్దా శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించారు. వాసవి క్లబ్ ఫార్మేషన్ డే సందర్భంగా పూర్వ గవర్నర్లు సింగిరికొండ రవీందర్, బండారు సత్యనారాయణలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వి104ఎ గవర్నర్ రాచర్ల కమలాకర్, ఐపిసి చల్లా లక్ష్మీకాంత్, వెంపటి శబరినాథ్, ఆర్ సి మిట్టపల్లి రమేష్, జెడ్ సి తౌణుకునూరి సంతోష్ , వాసవి క్లబ్ ప్రెసిడెంట్ బుద్దాశ్రీనివాస్ గుప్తా , బికుమళ్ళ.కృష్ణ , వంగవీటి రమేష్, బుద్ధా భాను తేజ, తెరటిపల్లి సతీష్ మొదలగు వారు పాల్గొన్నారు.

## జాతిపితకు నివాళులు అర్పించిన రాచకొండ శ్రీనివాస్





నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-
జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని ఎంజి రోడ్ లోని గాంధి విగ్రహానికి పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్, వాసవి క్లబ్ ఐపిసి రాచకొండ శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ భారత దేశ స్వాతంత్ర్యం కోసం అహింసా, సత్యాగ్రహం ఆయుధాలుగా పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం తీసుకుని వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయ భూములను కాపాడాలని వినతిపత్రం



### సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్02
మునగాల:మండలపరిధిలోని నరసింహాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి దేవాలయం పేరిట ఉన్న భూములను గుర్తించి స్వాధీన పరచు కొని వేలం ప్రక్రియ ద్వారాఆదాయాన్ని సమకూర్చి. దేవాలయ అభివృద్ధికి సహకరించాలని గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి గతంలో దేవాదాయ శాఖ వారు బహిరంగవేలం వేస్తామని తీసిన కరపత్రాన్ని అదే విధంగా అట్టి భూములను స్వాధీనపరచుకోవాలని.రాసిన లేఖను.ఇచ్చి వినూత్న రీతిలో నిరసనవ్యక్తంచేశారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ,గత నాలుగేళ్లుగా గ్రామంలో ఉన్న శ్రీ కోదండరామస్వామి దేవాలయం పేరిట పట్టా కలిగి ఉన్న 55 ఎకరాలభూమిని,గుర్తించి హద్దురాల ఏర్పాటుచేసి వేలం ప్రక్రియ ద్వారాఆదాయాన్ని సమకూర్చి శిథిలావస్థలో ఉన్న దేవాలయాన్ని.అభివృద్ధి చేయాలని సంబంధిత దేవదాయ శాఖ అధికారుల మరియు రెవిన్యూ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎన్ని రకాలుగా నిరసన దీక్షలు చేపట్టిన.ఫలితం లేదని.దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ అదనపు కమిషనర్ కమీషనర్ కు జిల్లా కలెక్టర్లకు ప్రజాప్రతినిధులకు. విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని.ప్రతి ఏటా కార్తీక మాసంలో జరిగే స్వామివారి కల్యాణానికి బిక్షాటన చేసి జరిపించే దౌర్భాగ్య పరిస్థితిలో దేవాలయం ఉందని.కనీసం ఇప్పటికైనా. సంబంధిత దేవాదాయ శాఖఅధికారులు.మొద్దు నిద్ర వీడి. అట్టి భూములను స్వాధీనపరచుకోవాలని. ఇలా గాంధీ జయంతి సందర్భంగా. గాంధీజీ చిత్రపటానికి. దేవదాయ శాఖ అధికారులు ముద్రించిన కరపత్రాన్ని. రాసిన లేఖను ఇచ్చి నిరసన వ్యక్తం చేయడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో, చెరువుపల్లి లింగయ్య, కన్నెబోయిన విజయ్, వీరబోయిన వీరస్వామి, వీరబోయిన నాగరాజు, కిన్నెర శ్రీను, తోకల వీరబాబు,వీరబోయిన గురవయ్య, మీసాల విజయ్, సుధీర్, పవన్, కిన్నెర కోటేష్, మిర్యాల వెంకట్, మొండితోక వినయ్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్‌ను పరామర్శించిన ప్రముఖవ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్



మునగాల ప్రతినిధి నీలగిరివార్త:అక్టోబర్ 02
మునగాల:ఇటీవల పితృవియోగం చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డిని సూర్యాపేట జిల్లా మునగాల మండల ప్రాంతానికి చెందిన, ప్రముఖవ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్,బృందం బుధవారం హైదరాబాదులో మంత్రి నివాసంలో,పరామర్శించిన అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసిఘన నివాళులర్పించారు.
ఈసందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మాట్లాడుతూ, తన తండ్రి పురుషోత్తంరెడ్డి, క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని, నైతిక విలువలనుపాటిస్తూ సమాజానికి,కుటుంబానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు.తన తండ్రి నుండి తాను ఎన్నో మంచి లక్షణాలని అలవర్చుకున్నట్టు తెలిపారు. రాజకీయాల వలన కుటుంబ సభ్యులకు తగినంత సమయం కేటాయించలేక పోయానని,తన తండ్రి మృతి అత్యంత బాధ కలిగించింది అన్నారు.మంత్రి ఉత్తమ్‌తో పాటు పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన వారిలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖవ్యాపారవేత్త నల్లపాటి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కోలిశెట్టి బుచ్చిపాపయ్య, మండల అధికారప్రతినిధి వెన్నెపల్లి వీరబాబు, శెట్టి గిరి,బెజవాడ గోవర్ధన్, కాసర్ల సీతయ్య, చింతకాయల ఉపేందర్, కొమ్ము ఈ ధరావు, ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జిల్లపల్లి శ్రీనివాస్, సోమపంగు గోపి,తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రులకు ముస్తాబవుతున్న కొండమల్లేపల్లి శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం



దేవరకొండ నీలగిరి వార్త
కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్ లో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా పండగని పురస్కరించుకొని శరన్నవరాత్రులకు దేవాలయం ముస్తాబయింది. గురువారం నుండి దేవాలయంలో దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్ఠించి నవరాత్రులు వివిధ రూపాలలో



అమ్మవారి కి పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం నవరాత్రులలో భక్తులకు పూజలు నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు వారి పేర్కొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



నీలగిరి వార్త పాలకీడు
గాంధీ జయంతి సందర్భంగా పాలకవీడు మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పాలకీడు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు యాద ఈశ్వరయ్య ప్రధాన కార్యదర్శి జనంపల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి గజవెల్లి నరసింహారావు యాదా ధనయ్య సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ ఆర్యవైశ్య సంఘ నాయకులు సాములు శేఖర్ పోలిశెట్టి అంకయ్య వరగాని సత్యం సతీష్ వెంకటేశ్వర్లు శ్రీను పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

## స్వచ్ఛ మిర్యాలగూడ యే లక్ష్యం బ్లాక్ కాంగ్రెస్ మిర్యాలగూడ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్



నీలగిరి వార్త /అక్టోబర్ 2/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్
మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మిర్యాలగూడ పట్టణంలోని 10 వ వార్డ్ రవీంద్రనగర్ కాలనీ లోని డ్రైనేజిలను పారిశుద్ధ కార్మికులతో కలిసి శుభ్రపరచిన మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



దేవరకొండ నీలగిరి వార్త
మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలు కొండమల్లేపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సందర్భంగా అధ్యక్షులు సముద్రాల ధనయ్య ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్ కోశాధికారి కర్నాటి శ్రీనివాసులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ అహింస సత్యం ధర్మం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం భారతదేశ పౌరులంతా కృషి చేయాలని పేర్కొన్నారు. పరాయి పాలన విదేశీయులను పారదలడం కోసం ప్రజలను చైతన్యవంతం చేసి అహింస ద్వారానే స్వాతంత్రాన్ని సిద్ధించేంతవరకు ఆయన తన నమ్మిన సిద్ధాంతల కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశానికి గొప్ప సంస్కృతి ఉంది

### సంస్కృతి గొప్పతనాన్ని చాటేదే బతుకమ్మా

### ఆడబిడ్డలకు గొప్ప పండుగ బతుకమ్మ

### దేవరకొండలో చిన్నారులు సైతం బతుకమ్మ సంబరాలు



దేవరకొండ నీలగిరి వార్త
జన్మత అమెరికా పౌరసత్వం కలిగిన ఏడాది పాప ఆర్ లక్ష్మీ మహిత(1) దేవరకొండ లోని అమ్మమ్మ తాతయ్య ఇంటికి వచ్చిన నేపథ్యంలో బుధవారం ఎంగిలి పువ్వు బతుకమ్మ సందర్భంగా మొదటి బతుకమ్మ వేడుకలను ఇలా సందడితో గడిపింది. చిన్నారులతో పువ్వులతో అందంగా చిట్టి చిట్టి బతుకమ్మలను పేర్చి బతుకమ్మ గొప్పతనాన్ని తెలియజేయడానికి ఉదాహరణగా నిలిచిన ఓ ఇంటి బతుకమ్మ.

## పాలకవీడు ఎంపీడీవో ఆఫీసులో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



నీలగిరి వార్త పాలకీడు
పాలకవీడు మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసు నందు బుధవారం రోజున గాంధీ జయంతి సందర్భంగా ఎంపీడీవో జీ లక్ష్మీ, గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్యాగ్రహం అహింస మార్గంలో భారతదేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు అని ఆయన చూపిన మార్గం నేటి యువతకు ఆదర్శప్రాయం అని అన్నారు. ఎ పి ఓ రాజు, కార్యాలయ సిబ్బంది - పి ఎం ఎల్ నర్సింహా రావు, గురుస్వామి, కల్పన, మహేష్,సైదులు, ఇ జి యస్ సిబ్బంది నాగరాజు, అన్వేష్, శ్రీనివాస్, పాల్గొన్నారు.